Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 283 Issue No : 283 | ఆదివారం Sunday | అక్టోబర్ 11, 2026 11 OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

COCKROACH JANTA PARTY

## అరెస్ట్‌ను ముందే ఊహించి..

- వీడియో విడుదల చేసిన అభిజీత్ దీప్కే
- ఢిల్లీ విమానంలో కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజీత్ డిప్కే అరెస్ట్
- జంతర్ మంతర్ నిరసనకు ముందే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అరెస్ట్‌ను ఊహించి ముందుగానే వీడియో రికార్డ్ చేసిన దీప్కే
- తన తర్వాత నిరసనకు ఎవరు నాయకత్వం వహిస్తారో ప్రకటించిన వైనం
- ఇది నియంతృత్వమంటూ పోలీసుల చర్యపై దీప్కే ఆగ్రహం

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో నేడు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సహా ముగ్గురు నేతలను, వారు ప్రయాణిస్తున్న విమానం ఢిల్లీలో ల్యాండ్ అయిన వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. - మిగతా 2లో..

## సామాజిక న్యాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు (బీసీ) సముచిత రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, చట్టపరమైన పరిమితులకు లోబడి వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన జరిగన మంత్రి మండలి సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రులు డోలా బాలశ్రీ వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, ఎస్. సవిత, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులతో కలసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రచార విభాగంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రి మండలి నిర్ణయాలను వివరించారు.



### రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ఆధారంగా సగటున 28.18 శాతం బీసీ రిజర్వేషన్లు

- రిజర్వేషన్లలో ఎక్కడైతే లోటు ఉంటుందో అక్కడ పార్టీ పరంగా 34 శాతానికి పైగా అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు,డోలా బాలశ్రీ వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి అండగా నిలిచారని, ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాల్లో బీసీల రాజకీయ సాధికారతకు కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. 2 లో..



## ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి..

### ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

- ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ
- అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ
- మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య
- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు
- రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి

ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించు కోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు.గత దశాబ్ద కాలంగా తాను మోదీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతు న్నానని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. 2 పేజీలో..



## ఢిల్లీలో 'అప్రకటిత ఎమర్-జెన్‌జీ'

### కేంద్రంపై శశి థరూర్ ఫైర్

- ఢిల్లీలో ఆంక్షలపై కేంద్రంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఫైర్
- సీజేపీ నిరసనను అడ్డుకునేందుకు యుద్ధ వాతావరణం సృష్టించారని ఆరోపణ
- సమాధానాలు కావాలి.. లాఠీలు కాదని వ్యాఖ్య

ఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. శనివారం ఢిల్లీలో కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 2 లో

## అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి

- జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లు, వార్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలో న్యాయపరమైన అండ అందించాలి
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తాడేపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా, అవసరమైనప్పుడు న్యాయపరమైన ఆయుధంలా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పూడి శ్రీహరి,






## జగన్‌కు ఈడీ షాక్..

### అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ

- జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్
- రోజువారీ విచారణ జరపాలని పిటిషన్‌లో అభ్యర్థన
- దశాబ్దకాలంగా సీబీఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు
- విచారణకు జగన్ వ్యక్తిగతంగా హాజరు కావాలని వినతి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటిషన్‌లో అభ్యర్థించింది. 2 లో..

## అప్రమత్తంగా వ్యవహరించండి

### పులి కదలికలపై ప్రజలకు నిరంతరం సమాచారం అందించాలి

- హనుమాన్ బృందాలను మోహరించి, పులిని త్వరగా సురక్షితంగా బంధించండి
- అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : తూర్పు గోదావరి జిల్లా చాగల్లు గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. గ్రామ సమీపంలోని పంట పొలాల మధ్య పులి ఉన్నట్టు గుర్తించిన నేపథ్యంలో గ్రామస్తులు అటవీశాఖ అధికారుల సూచనలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పులి కదలికలు, దానిని సురక్షితంగా బంధించేందుకు చేపడుతున్న చర్యలపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. - మిగతా 2లో..




పనామా : పనామాలో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దేశ దక్షిణ తీర ప్రాంతంలో 7.6 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం చోటుచేసుకుంది. ఈ ఘటనతో అధికారులు వెంటనే పసిఫిక్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత ప్రమాదం తప్పిందని నిర్ధారించి వాటిని ఉపసంహరించుకున్నారు.అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) ప్రకారం, భూకంప కేంద్రం పిటలోజా అరిబా సమీపంలో, భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. భూకంప తీవ్రతను తొలుత 8.0గా అంచనా వేసినప్పటికీ, తర్వాత 7.6కు సవరించారు.

## పనామాను వణికించిన భారీ భూకంపం..

### 7.6గా తీవ్రత నమోదు

- పలు భవనాలకు నష్టం, కూలిన చర్చి టవర్
- పసిఫిక్ తీర దేశాలకు మొదట సునామీ హెచ్చరికల జారీ
- ప్రమాదం తప్పిందంటూ తర్వాత హెచ్చరికల ఎత్తివేత
- ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అధ్యక్షుడి పిలుపు

ఈ భూకంపం ధాటికి రాజధాని పనామా నగరంతో పాటు పొరుగున ఉన్న కోస్టా రికా రాజధానిలోనూ భవనాలు తీవ్రంగా కంపించాయి. భయంతో ప్రజలు ఇళ్ల నుంచి, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. పెనోనోమే నగరంలోని ఒక కేథడ్రల్ టవర్ కూలిపోయిందని, మరికొన్ని నిర్మాణాలకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. 2 పేజీలో..

## ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్‌లో పెడుతున్నాం

- మంత్రి నారాయణ
- అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
- అక్టోబర్ 2028 నాటికి రాజధాని పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడి
- ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2028 అక్టోబరు నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈరోజు ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించి, ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతిపై 2 పేజీలో..

ప్రజాభూమి
శనివారం, అక్టోబర్ 10, 2026



# సంపాదకీయం

## నోబెల్ పై ట్రంప్ ఆశలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి ఈ సారి ఎవరిని వరించనుంది? ఈ శాంతి బహుమతి కోసం పలువురి మధ్య కీలక పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రపంచ శాంతి, మానవతా సంక్షోభాలపై నిరంతరం దౌత్యపరమైన పిలుపునిస్తున్న పోప్ లియోతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ, కెనడా ప్రధాని మార్క్ కార్నే, నార్డిక్ ప్రజాప్రతినిధులు లీసా మౌర్కోవ్స్కీ, అజా చెమినిట్జ్‌లు నామినేట్ అయినవారిలో ఉన్నారు. రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, శాంతిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గానూ ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరు గత కొన్నాళ్లుగా నామినేట్ అవుతోంది. అయితే ఈ ఏడాది నోబెల్ బహుమతుల ప్రకటన కొనసాగుతోంది. ఇప్పటికే మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు సాహిత్యంలో విజేతలను ప్రకటించారు. అయితే, శాంతి బహుమతిపై యావత్తు ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శుక్రవారం (అక్టోబరు 8న) విజేతను ప్రకటించనున్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం 208 మంది, 79 సంస్థలు సహా 287 నామినేషన్లు నమోదయ్యాయి. నోబెల్ కమిటీ నియమాల ప్రకారం అధికారిక నామినేషన్ల జాబితా 50 ఏళ్ల వరకు అత్యంత గోప్యంగా ఉంచుతారు. అయితే, నామినేట్ చేసిన వ్యక్తులు లేదా సంస్థల బహిరంగ ప్రకటనలు, అంతర్జాతీయ మీడియా కథనాలు, నిపుణుల విశ్లేషణల ఆధారంగా ఈ రేసులో ప్రముఖంగా పలు పేర్లు వినిపిస్తున్నాయి. వీటిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉన్నట్టు వెల్లడయ్యింది.నోబెల్ బహుమతి కోసం కొన్నేళ్లుగా విశ్వప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ తన మొదటి పదవీకాలం నుంచే నోబెల్ కల కంటున్నారు. అనేక యుద్ధాలను ఆపిన తానే అసలైన శాంతిదూతను అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య అబ్రహామ్ అకార్డ్‌తో చారిత్రక దౌత్య సంబంధాలు కుదిర్చినందుకు శాంతి బహుమతి పలుమార్లు నామినేట్ చేశారు. నార్వే పార్లమెంట్ సభ్యులు, అమెరికా కాంగ్రెస్‌లోని రిపబ్లికన్ ప్రతినిధులు, పాకిస్థాన్ వంటి దేశాలకు చెందిన నాయకులు అనేక సందర్భాల్లో ట్రంప్ పేరును అధికారికంగా ప్రతిపాదించారు. ఈ ఏడాది కూడా శాంతి బహుమతిపై అమెరికా అధ్యక్షుడు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో 'అయినా నాకు ఇవ్వరు లే' అంటూ నోబెల్ కమిటీపై బాహటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఎన్నో యుద్ధాలను ఆపానని, ఈ పురస్కారం నాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ట్రంప్.. నా కృషికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు' అంటూ రసరసలాడుతున్నారు. ఇటీవల నోబెల్ బహుమతుల ప్రకటనకు ముందు కూడా " నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను.. నోబెల్ కమిటీ నాకు ఇవ్వకపోతే వారికే అవమానం" అని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడైన కొద్ది నెలలకే బరాక్ ఒబామాకు నోబెల్ రావడంపై కూడా పలుసార్లు తన అక్కసు వెళ్లగక్కారు. భారత్‌కు చెందిన ప్యాడ్‌మాన్‌గా గుర్తింపు పొందిన అరుణాచలం మురుగనాథన్ కూడా నామినేట్ అయ్యారు. మహిళల రుతుక్రమ పరిశుభ్రతపై అద్భుతమైన సామాజిక విప్లవాన్ని తెచ్చినందుకు, ఆయన చేసిన కృషికి గానూ బహిరంగంగా నామినేట్ అయినట్టు నివేదికలు పేర్కొన్నాయి. ప్రపంచ వివాదాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, యుద్ధ నేరాలపై చట్టపరమైన జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి కృషిచేసిన అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ నేరాల కోర్టు , భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, అనేక దేశాలు శాంతియుతంగా అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రతీకగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం పేరు కూడా నామినేట్ అయ్యింది. మరోవైపు నోబెల్ శాంతి బహుమతికి తానే పూర్తిగా అర్హుడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా ప్రపంచ శాంతి కోసం తాను విశేష కృషి చేశానని, ఏకంగా ఎనిమిది యుద్ధాలను ఆపానని ఆయన పాతపాటే పాడారు. నార్వేజియన్ పీస్ కమిటీ శుక్రవారం ఈ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో శ్వేతసౌధంలో మీడియాతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ పురస్కారం ఇవ్వకపోతే, అది ఆ కమిటీకే పెద్ద అవమానమని ఆయన అన్నారు.2009లో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆయనకే తెలియదంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. గత ఏడాది నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మారియా కొరినా మచాడో ఆ అవార్డుకు తనకంటే ట్రంపే ఎక్కువ అర్హుడని చెబుతూ ఆమె బహుమతిని తనకు అందించారని గుర్తుచేశారు. వివిధ దేశాలపై వాణిజ్య సుంకాలను అస్త్రంగా ఉపయోగించి, అనేక యుద్ధాలు జరగకుండా అడ్డుకోగలిగానని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తానెన్నో యుద్ధాలను ఆపానని, నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హులెవరూ లేరంటూ గతంలో కూడా చాలాసార్లు ట్రంప్? పేర్కొన్నారు. నోబెల్ కమిటీని ఉద్దేశిస్తూ, వారి నిర్ణయం ఏంటో తమకు తెలియదని, తనలాంటి వారికి ఈ పురస్కారం ఇవ్వకపోవడమే వారికి అలవాటుగా కనిపిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి

లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయని, పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలని అన్నారు.రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచిందని అభినందించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో చనిపోయినవారి, డూప్లికేట్, అనర్హ ఓట్లు తొలగిస్తున్న పరిస్థితుల్లో, కొత్త ఓటర్ల జాబితా అందుబాటులోకి రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తొందరపడుతోందని సజ్జల అన్నారు. ఎస్ఐఆర్ ఫైనల్ జాబితా త్వరలోనే రావాల్సి ఉన్నప్పుడు, దానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారిని జాబితాలో చేర్చకుండా ఎన్నికలు నిర్వహిస్తే వారి రాజ్యాంగబద్ధ హక్కు దెబ్బతింటుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టకుండా శాతం నిర్ణయించడం ఏ ప్రాతిపదికన జరిగిందో వెల్లడించాలని సజ్జల డిమాండ్ చేశారు. కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆధారాలు వెల్లడించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు పోరాటం నామినేషన్ దశ నుంచే ప్రారంభమవుతుందని సజ్జల అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా అభ్యర్థులకు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని, అందువల్ల ముందుగానే అన్ని డాక్యుమెంట్లు సిద్ధం చేయించాలని సూచించారు. రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత నామినేషన్లకు చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున, అభ్యర్థులు, ప్రత్యామ్నాయ అభ్యర్థులు, అవసరమైన లీగల్ టీమ్‌లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చెప్పారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే న్యాయవాదులను మ్యాపింగ్ చేసి, వారి కాంటాక్ట్ వివరాలను కంప్యూటరైజ్ చేయాలని సజ్జల సూచించారు. గ్రామ స్థాయి అభ్యర్థికి కూడా తనకు అవసరమైనప్పుడు ఏ న్యాయవాదిని సంప్రదించాలో ముందుగానే తెలిసేలా వ్యవస్థ ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో లీగల్ వార్‌రూమ్, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు, రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం చేరి, అవసరమైతే స్టేట్ ఎలక్షన్ కమిషన్ లేదా కోర్టులను ఆశ్రయించేలా వ్యవస్థ పనిచేయాలని చెప్పారు. సెన్సిటివ్ ప్రాంతాలు, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగానే గుర్తించి, అక్కడి పరిస్థితులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులు లేదా ఇతరులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని ఆధారాలతో నమోదు చేయాలని సజ్జల చెప్పారు. ప్రతి ఫిర్యాదు, ప్రతి ఘటన, ప్రతి అధికారిపై వచ్చిన ఆరోపణను డిజిటల్‌గా రికార్డు చేసి, అవసరమైతే లీగల్ చర్యలకు ఉపయోగించాలన్నారు. ఫీల్డ్ స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియా, లీగల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# సామాజిక న్యాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో బీసీలకు రిజర్వేషన్ల పెంపు...**
1987లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. అనంతరం 1995లో పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని పేర్కొన్నారు. తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు కూడా ఈ రిజర్వేషన్ల ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాయని తెలిపారు. అయితే, 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. దీనివల్ల వివిధ స్థాయిల్లో సుమారు 17 వేల రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పునరుద్ధరించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గతంలో ఉన్న చట్టపరమైన నిబంధనల ఆధారంగా 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయితే, న్యాయస్థానాల్లో ఎదురైన అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించి, చట్టబద్ధంగా బీసీలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని వివరించారు.

**ప్రత్యేక కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు...**బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2026 ఫిబ్రవరి 19న జారీ చేసిన జీవో నెం. 3 ద్వారా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలు, జిల్లాలు, సామాజిక వర్గాల నుంచి సమాచారం సేకరించి, స్థానిక సంస్థల వారీగా బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు నివేదిక సమర్పించిందని తెలిపారు. కమిషన్ సిఫార్సులను పరిశీలించిన అనంతరం మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తదుపరి చర్యల కోసం ఎన్నికల సంఘానికి పంపినట్లు వివరించారు.

కమిషన్ సిఫార్సుల ప్రకారం స్థానిక సంస్థల స్వభావాన్ని బట్టి వేర్వేరు యూనిట్లను ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీని, సర్పంచ్ పదవులకు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలను, ఎంపీటీసీ పదవులకు సంబంధిత ప్రాంతీయ యూనిట్‌ను, జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు నిర్దేశిత జిల్లా లేదా రాష్ట్ర స్థాయి యూనిట్లను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. పట్టణ స్థానిక సంస్థల్లో వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్లకు కూడా సంబంధిత యూనిట్ల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.

**స్థానిక సంస్థల వారీగా బీసీ రిజర్వేషన్ల వివరాలు..**
ప్రత్యేక కమిషన్ నివేదిక ప్రకారం బీసీలకు ప్రతిపాదించిన రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడిస్తూ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు 26.73 శాతం, గ్రామ పంచాయతీ సర్పంచులకు 27.95 శాతం, ఎంపీటీసీలకు 25.55 శాతం, ఎంపీపీలకు 24.60 శాతం, జెడ్పీటీసీలకు 24.60 శాతం, జిల్లా పరిషత్ చైర్మన్లకు 23.08 శాతం, పట్టణ స్థానిక సంస్థల వార్డు సభ్యులకు 32.78 శాతం, మున్సిపల్ చైర్‌పర్సన్లకు 33.02 శాతం, మేయర్లకు 35.29 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.

ఈ గణాంకాల ప్రకారం స్థానిక సంస్థలన్నింటినీ కలిపి బీసీలకు సగటున 28.18 శాతం రిజర్వేషన్లు లభిస్తున్నాయని తెలిపారు. కొన్ని యూనిట్లలో శాతం తక్కువగా కనిపించినప్పటికీ, ఆయా ప్రాంతాల్లోని జనాభా వివరాలు, కమిషన్ సిఫార్సులు, చట్టపరమైన పరిమితుల ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించినట్లు వివరించారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు, 34 శాతం కంటే తక్కువ రిజర్వేషన్లు ఉన్న చోట్ల కూటమి భాగస్వామ్య పార్టీలు పార్టీ పరంగా 34 శాతానికి పైగా అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు.

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు భంగం కలగకుండా చర్యలు...**
రిజర్వేషన్ల ఖరారులో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా గౌరవిస్తూ, 2011 జనాభా లెక్కల ఆధారంగా వారికి కేటాయింపులు చేసినట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకున్న అనంతరం, వర్తించే చట్టపరమైన పరిమితులు మరియు న్యాయస్థానాల మార్గదర్శకాలకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు కూటమి భాగస్వామ్య పార్టీలు సన్నద్ధమవుతున్నాయని తెలిపారు.

**బీసీల సాధికారతకు కూటమి ప్రభుత్వ కట్టుబడిఉంది...** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్థానిక యూనిట్‌లోని జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్ణయించినట్లు తెలిపారు. మొదట ఎస్టీ, అనంతరం ఎస్సీ రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని, మిగిలిన రిజర్వేషన్ పరిధిలో బీసీలకు కేటాయింపులు చేసినట్లు వివరించారు.

కొన్ని యూనిట్లలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కారణంగా బీసీలకు చట్టబద్ధంగా కేటాయించగలిగే వాటా తగ్గే పరిస్థితులు ఉన్నప్పటికీ, బీసీలకు అదనపు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారు.

**బీసీలకు న్యాయం చేయడంలో రాజీ లేదు...** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీల సాధికారత కోసం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని తెలిపారు. బీసీలకు జాతీయ స్థాయిలో రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడంలో ఎన్డీఏ ప్రభుత్వ పాత్రను గుర్తించాలని పేర్కొన్నారు.

గతంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించారో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానంలో అభ్యంతరాలు ఎదురైనప్పుడు, బీసీలకు న్యాయం చేసేందుకు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన న్యాయపరమైన మార్గాలను పరిశీలించి, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లామని వివరించారు.

కమిషన్ నివేదిక ప్రకారం చట్టబద్ధంగా లభించే రిజర్వేషన్లతో పాటు, బీసీలకు పార్టీ పరంగా అదనపు ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బీసీలకు ఎక్కువ రాజకీయ అవకాశాలు కల్పించడం, స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యాతలని ఆయన తెలిపారు. బీసీల రాజకీయ సాధికారత, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రులు పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, ఎస్. సవిత, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్‌ను ముందే ఊహించి...

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసనకు కొన్ని గంటల ముందే ఈ ఘటన జరిగింది.ముంబై నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించిన అభిజీత్ దీప్కే, పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోశ్ రంకాలను విమానం ల్యాండ్ అయిన కొద్దిసేపటికే మహిళా అధికారులతో కూడిన ఢిల్లీ పోలీసుల బృందం అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా విమానంలోనే దీప్కే పోలీసుల చర్యను తీవ్రంగా నిరసించారు. తాను అరెస్టుకు సిద్ధపడే వచ్చానని, ఎవరికీ భయపడబోనని పోలీసులకు సవాల్ విసిరారు. ఈ పరిణామాలను నియంతృత్వంగా అభివర్ణించిన ఆయన, ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ కూడా ఇలా వ్యవహరించలేదని వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి లేనందున, ముందస్తు జాగ్రత్తగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చింది. తమ నేతలు నిరసన ప్రదేశానికి చేరుకోకుండా అడ్డుకోవడానికే పోలీసులు ఈ నిర్బంధాలకు పాల్పడ్డారని సీజేపీ ఆరోపించింది.అయితే, తన అరెస్ట్‌ను ముందుగానే ఊహించిన అభిజీత్ దీప్కే నిన్న రాత్రే ఒక వీడియో సందేశాన్ని రికార్డ్ చేశారు. తమ లీడర్లు పోలీసుల అదుపులోకి వెళ్లిన వెంటనే సీజేపీ ఆ వీడియోను విడుదల చేసింది. "మీరు ఈ వీడియో చూస్తున్నారంటే నాతో పాటు సౌరవ్, అశుతోశ్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అర్థం. మా గైర్హాజరీలో పార్టీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్ అజింక్య షిండే జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తారు. కార్యకర్తలంతా ఆయనకు మద్దతుగా నిలవాలి" అని దీప్కే ఆ వీడియోలో తన మద్దతుదారులను కోరారు.

# అప్రమత్తంగా వ్యవహరించండిలి

ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పులి సంచారానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు నిరంతరం చేరవేయాలని స్పష్టం చేశారు. ప్రజలు పొలాల వైపు ఒంటరిగా వెళ్లడం, పులిని నేరుగా చూడాలనే అత్యుత్సాహం ప్రదర్శించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, అటవీశాఖ అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

పులి అటవీ ప్రాంతం వెలుపల సంచరిస్తున్నందున దానిని సురక్షితంగా బంధించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో హనుమాన్ బృందాలను మోహరించి, దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ మొత్తం ఆపరేషన్‌ను అటవీశాఖ జోనల్ కన్జర్వేటర్ పర్యవేక్షణలో సమన్వయంతో నిర్వహించాలని స్పష్టం చేశారు.

# ఢిల్లీలో 'అప్రకటిత ఎమర్-జెన్‌జీ'

## : కేంద్రంపై శశి థరూర్ ఫైర్

తలపెట్టిన నిరసనను అడ్డుకునేందుకు విధించిన కఠినమైన భద్రతా ఆంక్షలను ఆయన తప్పుబట్టారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితులు 'అప్రకటిత ఎమర్-జెన్‌జీ'ని తలపిస్తున్నాయని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించారు.

తాను తెల్లవారుజామున 2 గంటలకు ఢిల్లీకి తిరిగి వచ్చానని, ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని థరూర్ పేర్కొన్నారు. కొన్ని వందల మీటర్లకే చెక్‌పోస్టులు, రోడ్లపై కాంక్రీట్ బారికేడ్లు, స్పైక్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. నగరం అంతటా 22,000 మంది పోలీసులు, పారామిలటరీ బలగాలను మోహరించడం యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోందన్నారు. సుమారు 250 రైళ్లు రద్దు కావడం, 45 మెట్రో స్టేషన్లు మూసివేయడం, రాజధాని నడిబొడ్డున ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం వంటి చర్యలు తిరోగమనానికి సంకేతమని విమర్శించారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (హ×=)కు వ్యతిరేకంగా సీజేపీ జంతర్ మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. అయితే, ఢిల్లీ పోలీసులు ఈ నిరసనకు అనుమతి నిరాకరించారు. ఆందోళనకారులు గుమిగూడకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సహా వందలాది మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎన్నికల నిర్వహణపై నమ్మకం ఉన్న ప్రభుత్వం ప్రశ్నలను స్వాగతిస్తుందని, కానీ రాజధానిని కోటగా మార్చడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తుందని థరూర్ అన్నారు. "ప్రభుత్వం సమాధానాలు చెప్పాలి కానీ లాఠీలతో దాడులు చేయకూడదు. భావప్రకటనను గౌరవించాలి కానీ అణచివేతకు పాల్పడకూడదు" అని ఆయన హితవు పలికారు. ప్రజాస్వామ్యం పనితీరును ప్రశ్నించేవారి పట్ల ప్రభుత్వం వ్యవహరించే తీరు సిగ్గుచేటని ఆయన అభిప్రాయపడ్డారు.

# ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం

మొదటి పేజీ తరువాయి

సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత నెలలో వర్షాల కారణంగా పనులకు కొంత ఆటంకం కలిగిందని, ఇప్పుడు పనులు తిరిగి వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఐకానిక్ టవర్ల నిర్మాణంలో మొదటి డయాగ్రిడ్ పూర్తయిందని, ప్రతి రెండు నెలలకు 6 అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించామని వివరించారు. ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు ఫౌండేషన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని, నవంబర్ 11 తర్వాత వాటి ప్రారంభోత్సవాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికలను



పెండింగ్ లో పెడుతున్నామని తెలిపారు.రాజధాని నిర్మాణంపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణ మండిపడ్డారు. విమర్శలు చేసేవారు అమరావతికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 35 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రతి నిర్మాణ సంస్థకు స్పష్టమైన టార్గెట్లు విధించామని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ కోసం ల్యాండ్ పూలింగ్ చాలా వరకు పూర్తయిందని, డిసెంబర్ నాటికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించి సింగపూర్ మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందని వెల్లడించారు.

# పనామాను వణికించిన భారీ భూకంపం..

పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.భూకంపం సంభవించిన వెంటనే, యూఎస్ సునామీ వార్నింగ్ సిస్టమ్ పనామా, కొలంబియా, ఈక్వడార్ సహా మధ్య అమెరికా పసిఫిక్ తీరాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల 1 నుంచి 3 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగసిపడవచ్చని అంచనా వేసింది. అయితే, కొంతసేపటి తర్వాత పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్ పరిస్థితిని సమీక్షించి, పెద్ద ప్రమాదం ఏమీ లేదని ప్రకటించింది. దీంతో సునామీ హెచ్చరికలను ఎత్తివేశారు. ప్రధాన భూకంపం తర్వాత 6.6 తీవ్రతతో సహా పలుమార్లు భూమి కంపించింది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై వెంటనే స్పష్టత రాలేదని, కొందరికి స్వల్ప గాయాలైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. పనామా అధ్యక్షుడు జోస్ రాఉల్ ములినో ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. పనామా కెనాల్ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం అధికారులు నష్టం అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

# జగన్‌కు ఈడీ షాక్..

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కారం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.

# జనసేనను తక్కువ చేస్తే సహించేది లేదు

### స్పష్టం చేసిన జనసేన పార్టీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డలో ఇటీవల జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదుపై కొంత మంది టీడీపీ నాయకులు చేసిన విమర్శలను జనసే న పార్టీ నాగాయలంక మండల నాయకులు ఖండించారు. శనివారం నాగాయలంకలో జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివ విష్ణు, మండలి ఉదయభాస్కర్ మాట్లాడుతూ టీడీపీ విస్తృత సమావేశంలో జనసేన పార్టీ బలం గురించి చర్చ అవసరమా? అని ప్రశ్నించారు. జనసేన పార్టీని తక్కువ చేసి మాట్లాడే అవసరం ఏమొచ్చిందన్నారు. జనసేన పార్టీపై, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుపై మండల బాలవర్ధి, తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు తదితరులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

2014లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే 80 వేల ఓట్లు వచ్చాయని, 2019లో టీడీపీ విడిగా పోటీ చేస్తే 57 వేల ఓట్లు వచ్చాయని, 2024లో కలిసి పోటీ చేస్తే లక్షా 13వేల ఓట్లు వచ్చాయన్నారు. భుజాలపై మోసి గెలిపించామంటున్న బాలవర్ధి 2024ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రంలో గెలిచిన ప్రతి టీడీపీ ఎమ్మెల్యేను నేటికీ భుజాలపై మోస్తున్న జనసేన నాయకుల కష్టం శ్రమ కనిపించలేదా అని ప్రశ్నించారు. జనసేన గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. జనసైనికులు ఆత్మాభిమానం తాకట్టుపెట్టే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో వైసీపీకి భయపడి గుమ్మం దాటని టీడీపీ నాయకులు అవసరం తీరాక ఏరు దాటాక బోడి మల్లన్న తరహాలో మాట్లాడటం సరికాదన్నారు. కూటమి ఏర్పాటు, ఎన్నికల్లో విజయంలో కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కలిసి పని చేస్తుంటే, స్థానిక నాయకులు కవ్వించే వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదన్నారు.

ఇటీవల టీడీపీ నిర్వహించిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఎక్కడా కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఫోటోలు గాని, ప్రస్తావన గాని లేకుండా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఎన్నికల ముందు జనసేన కావాలి, పవన్ కళ్యాణ్ కావాలి, జనసేన పార్టీ ఓట్లు కావాలి కానీ కూటమి ప్రభుత్వ విజయాలు ప్రజల దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నంలో జనసేన గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. అయినప్పటికీ ఎమ్మెల్యే సూచన మేరకు తామెక్కడా ఈ అంశంపై ఇప్పటివరకు విమర్శలు చేయలేదన్నారు. ప్రభుత్వ విజయాలు ప్రజల మధ్యకు తీసుకువెళ్లే కీలకమైన కార్యక్రమంలో జనసేనను కలుపుకోని టీడీపీ నాయకులు ఇటీవల రహదారులకు సాస్కి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రికి పార్టీ పరంగా గ్రామాల్లో జన సైనికులు పాలాభిషేకాలు చేసుకుంటే దాన్ని విమర్శించడం సరికాదన్నారు. బీసీ గ్రామాల్లో జనసేన బలాబలాల గురించి ఒక నాయకుడు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ఏ గ్రామంలో ఏ పార్టీకి ఎంత బలము ఉందో ఎంత పెరిగిందో మీరు ఎలా చెబుతారన్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏకఛత్రాధిపత్యంగా అధికారం చెలాయించిన అనేక పార్టీలు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నాయని ప్రశ్నించారు. పార్టీల బలాబలాలు ప్రజల ఆలోచనలు బట్టి ప్రతి ఎన్నికలకు మారుతూ ఉంటాయని వాస్తవం తెలియదా అని ప్రశ్నించారు. సమన్వయ కమిటీలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన అంశాలు బహిరంగ వేదికపై మాట్లాడటం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ వారికి ఎన్ని పదవులు తీసుకున్నారో గుర్తు లేదా అన్నారు. వేదికల మీద ఎమ్మెల్యే పక్కన టీడీపీ నాయకులు కూర్చున్నప్పటికీ పెద్దలు అనే గౌరవంతో తాము వెనుక ఉన్నామన్నారు. తమను పిల్లల పార్టీ అంటే తాము వారిని వృద్ధుల పార్టీ అనలేమా అని ప్రశ్నించారు.



గత రెండున్నర ఏళ్లుగా అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అభివృద్ధి ప్రదాత, మంచివారు అని పొగిడిన నాయకులకు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నియామకం తరువాత ఈ సమస్యలన్నీ వచ్చాయన్నారు. ఈ విమర్శలు చేయటం తెలిసి జరిగినా తెలియక జరిగినా ఈ ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇంచార్జిపై ఉందన్నారు. తాము జన సైనికులుగా ఏనాడు ఎమ్మెల్యే మాట దాటి మాట్లాడబోమన్నారు. ఇకముందు జనసేన పార్టీని తమ ఎమ్మెల్యేను తక్కువ చేసి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.

పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని మిత్ర ధర్మం పాటించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), పీఏసీఎస్ అధ్యక్షులు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పిరాటి శిరీష, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పద్యాల వెంకట ప్రసాద్, పార్టీ నాయకులు రేవు సువర్ణ రాజు, ముమ్మారెడ్డి సురేష్, మాదివాడ అర్జునరావు, తోట కొండలు, మాజీ సర్పంచ్ దాసరి రాంబాబు, ఏటిమొగ నీటి సంఘం అధ్యక్షులు అనిమిశెట్టి వెంకటేశ్వరరావు, సనకా శేషు, బీసాబత్తుని లంకేశ్వరరావు, భోగాది కరుణాకర్ రేమాల మురళీ, తోట రత్నారావు, కైతేపల్లి ఆనంద్, యర్రంశెట్టి బసవ, రేమాల నరసింహారావు, కారాని రాంకుమార్, పిరాటి బలరాం, యర్రంశెట్టి సాయి, భోగాది సతీష్, పొన్నూరు భాను, మత్తి చిన్నరాజా తదితరులు పాల్గొన్నారు.



# సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పల్లె పండుగ కార్యక్రమం గ్రామాలకు నిజమైన పండుగ తెస్తోందని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని భావదేవరపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామంలో ఎంపీపీ స్కూల్ వద్ద నుంచి జెడ్పీ హైస్కూల్, ఎంవీకే ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజ్ మీదుగా ఎస్టీ కాలనీ వరకు నూతనంగా 600 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పల్లె పండుగ-3.0 భాగంగా వీబీజీ రాంజీ నిధులు రూ.40 లక్షలు మంజూరు అయిన సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు కృతజ్ఞతలు తెలిపారు. మూడు విద్యాలయాల



విద్యార్థులకు, నిరుపేద ఎస్టీలకు పటిష్టమైన సీసీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పల్లె పండుగ-3.0 కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృషితో నియోజకవర్గానికి రూ.17,18,35,000లు మంజూరు అయినట్లు వివరించారు. తద్వారా నియోజకవర్గంలో అనేక రహదారులు అభివృద్ధి కానున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్లు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, కూటమి నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివవిష్ణు, ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు బండ్రెడ్డి నీలాంబరరావు, కూనపరెడ్డి నాగమల్లేశ్వరరావు, మాదివాడ అర్జునరావు, పెద్దసంఖ్యలో జనసైనికులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.




# మచిలీపట్నంలో ఘనంగా అమావాస్య అన్నసమారాధన

### 1200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నం పట్టణంలో అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే మహా అన్నసమారాధన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. బ్రహ్మశ్రీ జి.వి. మురళి స్వామి ఆశీస్సులతో కోనేరు సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1,200 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సమితి నిర్వా హకులు మాట్లాడుతూ, రాబోయే కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫోర్ట్ రోడ్‌లోని ఎల్ఐసీ భవనం పక్కన ఉన్న నక్షత్ర వారి విడిది ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అయ్యప్ప స్వాములు, భవానీ దీక్షాధారులు, శివ దీక్షాధారులకు కార్తీక మాస అన్నసమారాధన (సద్ది) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు కోకా సత్యనారాయణ, అధ్యక్షులు మహారెడ్డి సత్యనారాయణ, కోశాధికారి కోన ప్రసాద్ కిరణ్ స్వామి, గౌరవ సలహాదారు కే.కే.తో పాటు పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వైసీపీ నిలిపేసిన రోడ్డుకు పవన్ కళ్యాణ్ సహకారంతో మోక్షం

**-నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలి వెంకట్రామ్**

**తలమడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

వైసీపీ ప్రభుత్వం రాగానే నిలిపివేసిన రోడ్డుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మోక్షం కలిగిందని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం సాయంత్రం చల్లపల్లి మండలంలో లక్ష్మీపురం నుండి చింతలమడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. సుదీర్ఘ కాలంగా తాము ఎదుర్కొంటున్న రోడ్డు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో డిప్యూటీ స్పీకరుగా మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించిన ఈ రోడ్డు నిర్మాణ పనులను వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో ఆపేసిందన్నారు. గత ఐదేళ్లు ఈ రోడ్డు అభివృద్ధిని విస్మరించటంతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పాత పనుల అగ్రిమెంట్ల కారణంగా ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించి, అడ్డంకులు తొలగించి, తాజాగా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 2.20 కిలోమీటర్లు నూతన తారు రోడ్డు నిర్మాణానికి వీబీజీ రాంజీ నిధులు రూ.కోటీ ఐదు లక్షల అరవై వేలు మంజూరు చేయించినట్లు తెలిపారు. తద్వారా ఈ రోడ్డు నిర్మాణంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కీలక పాత్ర పోషించారన్నారు. త్వరలో వంతెన నిర్మాణం కూడా పూర్తి అవుతుందన్నారు. దీంతోపాటు బిరుదుగడ్డకు గ్రావెల్ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో రూ.17,18,35,000లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, పీఏసీఎస్ చైర్మన్లు బొందలపాటి వీరబాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, యలవర్తి చిన్నా, మాజీ సర్పంచులు మండలి ఉదయభాస్కర్, కొల్లూరి కోటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ దాసరి సురేష్, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, నీటి సంఘ అధ్యక్షులు నూకల నరేష్, సొసైటీ పర్సన్ సూదాని పూర్ణ, పార్టీ నాయకులు గుడివాక శివరావు, అడపా రాంబాబు, పసుపులేటి రవికుమార్, అనుమకొండ పూర్ణ, బుల్లా కిషోర్, యడ్లపల్లి బుజ్జి, మిరియాల జితేంద్ర, కూరేటి సురేష్, కూరేటి రాఘవ, రెడ్రౌతు భాను, వాసన దుర్గాప్రసాద్, శీరం కిరణ్, సూదాని మాధవరావు, పెద్దసంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా దీవి గోపాలాచార్యులు జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, దీవి వంశీయులు



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

దేశవ్యాప్తంగా ఆయుర్వేద వైద్య అభివృద్ధికి దీవి గోపాలాచార్యులు కృషి చిరస్మరణీయం అని నియో జ కవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం వారి స్వగ్రామం నాగాయలంక మండలం భావదేవరపల్లిలో గోపాలాచార్యులు 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి గోపాలాచార్యులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ వైద్య పరిశోధకునిగా, ఆయుర్వేద పండితునిగా ఖ్యాతి గడించిన గోపాలాచార్యులు 1917లో ఆయన అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి కృషిచేశారన్నారు. వారి సేవలకు వైద్యరత్న, ఆయుర్వేద మార్తాండ భిషజ్మణి బిరుదులు అందుకుని ప్రఖ్యాతి పొందారన్నారు. ఆయుర్వేద వైద్యానికి ప్రఖ్యాతిపొందిన గోపాలాచార్యులు దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలోనూ, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారున్నారు. అంతటి ఖ్యాతి కలిగిన గోపాలాచార్యులు దివిసీమ వాసి కావటం గర్వకారణం అన్నారు. గోపాలాచార్యులు ఖ్యాతి భావితరాలకు తెలియచెప్పేందుకు గత ఏడాది ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఈ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దీవి వంశీయులు దీవి రామకృష్ణమాచార్యులు, దీవి వేంకటేశ్వరకుమార్, దీవి సత్యప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, కూటమి నాయకులు బండ్రెడ్డి హరి, భోగాది శివవిష్ణు, ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు బండ్రెడ్డి నీలాంబరరావు, కూనపరెడ్డి నాగమల్లేశ్వరరావు, మాదివాడ అర్జునరావు, పెద్దసంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలకు కృష్ణా జిల్లా సన్నద్ధం

### ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధమే.. 491 పంచాయతీల్లో ఏర్పాట్లు పూర్తి

### 4,924 పోలింగ్ కేంద్రాలు.. 9.98 లక్షల మంది ఓటర్లు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

గ్రామ పాలనకు కీలకమైన పంచాయతీ ఎన్నికలకు కృష్ణా జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోం ది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను దాదాపు పూర్తి చేశామని, ప్రభు త్వం ఎన్నికల నిర్వహణకు నిర్ణయం తీసుకుని షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ప్రక్రియను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు, వార్డుల వివరాలు తదితర అంశా లపై ఇప్పటికే అధికారులు దృష్టి సారిం చినట్లు చెప్పారు.కృష్ణా జిల్లాలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు మూడు పంచాయతీ డివిజన్లు ఉన్నాయి. జిల్లా పరిధిలో మొత్తం 497 గ్రామ పంచాయతీలు ఉండగా, ప్రస్తుతం 491 పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. గుడివాడ డివిజన్ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీలను గుడివాడ మున్సిపాలిటీలో విలీనం చేసినందున ఆయా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.



దీంతో మిగిలిన 491 పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియకు సన్నద్ధమవుతున్నట్లు జిల్లా అధికారిణి తెలిపారు .జిల్లాలోని 26 మండలాల పరిధిలో 491 పంచాయతీలకు 4,780 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డులకు సంబంధించి ఎన్నికల నిర్వహణ కోసం 4,924 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని . పోలింగ్ కేంద్రాల గుర్తింపు, అవసరమైన సౌకర్యాలు, ఎన్నికల సిబ్బంది తదితర అంశాలపై అధికా రులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు జిల్లా పంచా యతీ శాఖ అధికారిణి ధనలక్ష్మి వెల్లడించారు.

దాదాపు పది లక్షల మంది ఓటర్లుగ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో కృష్ణా జిల్లాలో దాదాపు 10 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 491 పంచాయతీల పరిధిలో మొత్తం 9,98,854 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించా రు. ఇప్పటికే ఆయా పంచాయతీలకు సంబం ధించిన ఓటర్ల జాబితాలను ప్రకటించినట్లు జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. ఓటర్ల జాబితాల ప్రకటనతో ఎన్నికల ప్రక్రియకు అవసరమైన కీలకమైన కసరత్తు చేసి పూర్తిచేశారు.వర్గాల వారీగా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే ఎస్టీ ఓటర్లు 21,744 మంది, ఎస్సీ ఓటర్లు 2,54,353 మంది, బీసీ ఓటర్లు 4,28,937 మంది, ఇతర వర్గాలకు చెందిన ఓటర్లు 2,93,020 మంది ఉన్నారు. ఈ గణాంకాలు జిల్లాలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి. లక్షలాది మంది ఓటర్లు తమ గ్రామాల్లో స్థానిక పాలనకు నాయకత్వాన్ని ఎన్ను కోనున్నారు.ఎన్నికల తేదీ ఎప్పుడు ప్రకటించినా ఎలాంటి జాప్యం లేకుండా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా అవసరమైన సౌకర్యాలు, ఓటర్ల జాబితాలు, వార్డుల వివరాలు తదితర అంశాలను ఇప్పటికే సిద్ధం చేశారు . ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు ధనలక్ష్మి పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పాలనకు పంచాయతీ ఎన్నికలు అత్యంత కీలకమైనవి. గ్రామ సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర ప్రధానంగా ఉంటుంది. దీంతో ఎన్నికల కోసం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆసక్తి నెలకొంది . ఒకవైపు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతుండగా, మరోవైపు గ్రామాల్లో రాజకీయ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పంచాయతీ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎం ధనలక్ష్మి స్పష్టం చేశారు..

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 11 అక్టోబరు 2026


## కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

- రోడ్డు పనులు భేష్.. గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి.
- కూటమి పాలనను అన్ని వర్గాలూ స్వాగతిస్తున్నాయి.
- వైసీపీ నేతలకు నియోజకవర్గంలో మాట్లాడేందుకు సమస్యలు లేకే జిల్లాలో హంగామా: ముత్యాల బాబ్జి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి అన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనను అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఎలాంటి సమస్యలు లేకపోవడంతోనే వైసీపీ నేతలు జిల్లా స్థాయిలో సమస్యల పేరుతో హంగామా చేస్తున్నారని బాబ్జి విమర్శించారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న ఆరోపణలు ఎక్కువగా వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నాయని, వాటిని ప్రజా సమస్యలుగా చిత్రీకరించి పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**మద్యం ధరలపై దుకాణ యజమానులను ప్రశ్నించాలి**

మద్యం వ్యాపారంలో లాభనష్టాల గురించి దుకాణ యజమానులు, సిండికేట్లను ప్రశ్నించాలని బాబ్జి సూచించారు. వైసీపీకి చెందిన వారు నిర్వహిస్తున్న మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా ఆ పార్టీ నాయకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరిగితే మద్యం ధరలు కూడా నియంత్రణలోకి వస్తాయని పేర్కొన్నారు.

**రైతులు, ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టి**

ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు సాగునీరు, యూరియా అందుబాటు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని బాబ్జి



తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగింపు చర్యలు చేపట్టడంతో పాటు తాగునీరు, సాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని, కబ్జాదారుల నుంచి స్థల యజమానులకు రక్షణ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగానే కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వ పాలనపై విమర్శలు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారి అనేక ప్రాంతాల్లో రహదారులు చెరువులను తలపించాయని బాబ్జి విమర్శించారు. రోడ్ల నాణ్యత, అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. 2019-24 మధ్యకాలంలో గత ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు రాకుండా అడ్డుకున్న చరిత్ర వైసీపీ పాలకులదేనని ఆరోపించారు. వాస్తవాలను కప్పిపుచ్చి కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా ఎగురవేయడం ఖాయం**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమస్యల పేరుతో చిర్ల జగ్గిరెడ్డి హంగామా చేస్తున్నారని బాబ్జి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గంలో కూటమి పార్టీలు ఘన విజయం సాధించి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## శంఖవరం బైపాస్ రోడ్డు నిర్మాణంపై ఎమ్మెల్యే సమీక్ష

-రోడ్డు నిర్మాణ నివేదికలను పరిశీలించిన వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గంలో రహదారి సదుపాయాల అభివృద్ధిపై ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శంఖవరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రత్తిపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రౌతులపూడి, శంఖవరం మండలాల తహసీల్దార్లతో సమావేశమైన ఎమ్మెల్యే.. శంఖవరం-రౌతులపూడి రహదారి నిర్మాణానికి సంబంధించిన వివరాలతో పాటు, శంఖవరం బైపాస్ రోడ్డు నిర్మాణంపై అధికారులు సమర్పించిన నివేదికలను పరిశీలించారు.బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఉన్న సాధ్యాసాధ్యాలు, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, నియోజకవర్గంలో రహదారి సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రౌతులపూడి, శంఖవరం మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలి

-ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాకు వినతిపత్రం అందజేసిన ఆశా వర్కర్లు



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ఆశా వర్కర్ల కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలకు పెంచాలని కోరుతూ ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన ఆశా వర్కర్లు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాకు వినతిపత్రం అందజేశారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిసిన ఆశా వర్కర్లు తమ సమస్యలను వివరించారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేల వేతనం మాత్రమే అందుతోందని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని కోరారు.అలాగే అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, ఆశా వర్కర్ల నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, శిక్షణ పొందిన ఏఎన్ఎం, జీఎన్ఎం అభ్యర్థులకు శాశ్వత పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను ఆశా వర్కర్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా, ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## VOA గౌరవ వేతనం రూ.26 వేలకు పెంచాలి

ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాకు వినతిపత్రం అందజేసిన ఏలేశ్వరం మండల VOA



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

గ్రామ సంస్థ సహాయకుల గౌరవ వేతనాన్ని నెలకు రూ.26 వేలకు పెంచాలని కోరుతూ ఏలేశ్వరం మండలానికి చెందిన ఊూాలు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాకు వినతిపత్రం అందజేశారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిసిన VOA తమ సమస్యలను వివరించారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేల గౌరవ వేతనం మాత్రమే అందుతోందని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని గౌరవ వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని కోరారు.తమ ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని గౌరవ వేతనం పెంపు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యేను ఊూాలు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా, VOA గౌరవ వేతనం పెంపు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థి,యువజన సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఓట్ల చోరీకి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్ ఖండించారు.విద్యార్థి, యువజన సంఘాల నాయకులను కార్యాలయాల్లోకి చొరబడి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని పేర్కొన్నారు.అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమాలను అణచివేయాలని చూస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## 16 నుండి జాతీయస్థాయి సీనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలు

కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో స్వర్గీయ చెరుకూరి బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ చైర్మన్, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, శ్రీనివాస్ రాజు వెల్లడించారు. పాలకొల్లు లో శనివారం గాంధీ భగవాన్ రాజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోటీలు సీనియర్ సింగిల్స్ అండ్ డబుల్స్ లో ఉంటాయని, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్, 70 ప్లస్, 75 ప్లస్ వారికి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, టౌన్ హాల్, నరసాపురంలో ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణాల్లో టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ప్రైజులు మూడు లక్షలు రూపాయలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల వారంతా పోటీల్లో పాల్గొన వచ్చు అని తెలిపారు. ఈనెల 18వ తేదీన అధికారికంగా మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని ఆ కార్యక్రమానికి ఆర్డిఓ దాసిరాజు పాల్గొంటారని తెలిపారు. సింగిల్స్ ఎంట్రీ ఫీజు రూ .1000, డబుల్స్ ఎంట్రీ ఫీజు రూ 1500 రూపాయలు



నిర్ణయించినట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు స్వర్గీయ బుద్ధ అవతారం రాజకుమారుడు వర్మ రూ 5 లక్షలు విరాళంగా ఇస్తున్నారని తెలిపారు.

కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థ క్రీడలకు ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇవ్వాలని సదుద్దేశంతో ఉచితంగా టెన్నిస్ టోర్నమెంట్ క్రీడలకు శిక్షణ ఇస్తున్నా మని గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ పోటీలు బ్రోచర్స్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిటిడిసి బాబు, ఆర్ రమేష్ బాబు రాజు, జి సూర్యనారాయణ రాజు, కలిదిండి గణపతి రాజు, మనోహర్ రాజు, సీతారామరాజు, దేవరపు లక్ష్మీనారాయణ, కటారి నాగేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. ఎస్ఐఆర్ రద్దు చేయాలి

సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సీపీఎం జిల్లా కార్యదర్శి రాళ్లబండి లింగరాజు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని విమర్శించారు.

అర్హులైన ఓటర్ల ఓట్లను పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మూడు పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో 5 మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లాలో మిగిలిన 5 మద్యం దుకాణాలకు లాటరీ ద్వారా లైసెన్సులు జారీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనాల ఆవులయ్య తెలిపారు.దరఖాస్తుదారుల సౌకర్యార్థం 7 ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 19 అర్ధరాత్రి 12 గంటల వరకు గడువు ఉందని, అక్టోబర్ 20న ఏలూరు కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో లాటరీ నిర్వహిస్తామని తెలిపారు.దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలుగా నిర్ణయించగా,ప్రతి దుకాణానికి కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## రామచంద్రపురం పట్టణం గుబ్బలవారి పేటలో మేకల కబేళాను తరలించాలి

- ఆర్డీవో సరళావతికి స్థానికులు వినతి.
- చెత్తా చెదారం వేసే డంపింగ్ ప్రాంతాన్ని వేరే చోటికి మార్చాలి
- ఆరునెలల వ్యవధిలో సమస్య పరిష్కారం




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణ పరిధిలో గల గబ్బుల వారి పేటలో గల మేకల కబేళాను ఇక్కడ నుండి వేరే ప్రాంతాని తరలించాలని స్థానిక వార్డు ప్రజలు రామచంద్రపురం ఆర్డీవో ఏ.సరళావతిని కోరారు.ఈమేరకు శనివారం రామచంద్రపురం పట్టణ పరిధిలో పలు వార్డుల్లో ఆర్డీవో సరళావతి మున్సిపల్ కమిషనర్ రాజు, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజలను కలిసి సమస్యలు అడిగి నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుబ్బల వారి పేటలో స్థానికులు ఆర్డిఓ ను కలిసి తమ ప్రాంతంలో మేకలకు కబేళా కారణంగా వస్తున్న దుర్వాసన తట్టుకోలపోతున్నామని ,అలాగే ఇదే ప్రాంతంలో చెత్తాచెదారం వేసే డంపింగ్ ప్రదేశాన్ని వేరే చోటికి తరలించాలి కోరారు. ఇక్కడ వేసే చెత్తని ప్రతీ రోజూ కుక్కలు పందులు , చిందర వందరగా చేయడంతో రహదారిపై కి వచ్చి నివాస ప్రాంతాల్లో దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు.ఈసందర్బంగా స్పందించిన ఆర్డీవో సరళావతి స్థానికుల కోరిక మేంకు రెండు ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.దీంతో సమస్యను పరిగణంలోకి తీసుకుని మేకల కబేళాను ఆరునెలల వ్యవధిలో తరలించేందుకు ఏర్పాట్లు చేయిస్తామని,అలాగే చెత్తా చెదారం వేసే డంపింగ్ ప్రదేశాన్ని నెల రోజుల వ్యవధిలో తొలగించనున్నట్లు ఆర్డీవో ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఎస్ఐఆర్లో తొలగించిన ఓటర్ల వివరాలపై ఆర్డీవో ఇంటింటికి తనిఖీ

పట్టణంలో కమీషనర్, రెవిన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన.

ఆర్డీవో స్వయంగా ఓటర్లను కలుసుకొని ధ్రువీకరణ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇటీవల తొలగించిన ఓటర్లు వివరాలపై రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారిణి, ఆర్డీవో ఏ.సరళావతి క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు , రెవెన్యూ అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలగించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఇళ్లకు వెళ్లి స్వయంగా తెలుసుకుని క్షేత్రస్థాయిలో ధృవీకరించారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మున్సిపల్ కమిషనర్, ఆర్ ఆర్ ఆర్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. శేషగిరి.రా మచంద్రపురం సూపర్‌వైజర్లు , బూత్ స్థాయి అధికారులు తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## ఛాంబర్స్ కళాశాల అభివృద్ధికి రూ.10 లక్షలు విరాళం

కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు చాంబర్స్ కళాశాల అభివృద్ధికి రూ.10 లక్షలు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థ నుంచి విరాళంగా అందజేయనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఛాంబర్ కళాశాల ఫ్రెషర్స్ డే ఉత్సవాలు కళాశాల కమిటీ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మాజీ ఏఎంసీ చైర్మన్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కమిటీ చైర్మన్, ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ సంస్థ విద్యకు, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే విరాళం ప్రకటన జరిగిందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న యాజమాన్యానికి,దాతలకు, సిబ్బందికి ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు అభినందనలు తెలిపారు. ఛాంబర్స్ కళాశాలలో కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందించడం, ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులంతా ఈ కళాశాలలో విద్యను అభ్యసించి జీవితంలో మంచి భవిష్యత్తును పొంది కళాశాలకు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరారు. సభాధ్యక్షుడు, చాంబర్స్ కళాశాల కమిటీ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత ఖర్చుతో కూడిన ఇంజనీరింగ్ కాలేజీకి వెల్లనక్కర్లేదని, తమ కళాశాలలో డిగ్రీ చదివినప్పటికీ జాబ్స్ ఇచ్చే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు 37 కంపెనీల ద్వారా ఇంతవరకు 1680 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు



తెలిపారు. ఈ సందర్భంగా ట్విన్స్ ప్రసన్న, యామిని చేసిన నృత్యం అందర్నీ అలరించింది.ముందు గా జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమం ప్రారంభించారు.డివైఇవో బి అప్పారావు, కళాశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, కనుమూరు సీతారామరాజు, వేగేశ్న రంగరాజు, డాక్టర్ ఏబిఎస్ మూర్తి, ఎన్ సీతా రామారావు, కటారి నాగేంద్రరావు, దేవరపు లక్ష్మీనారాయణ, పోలిశెట్టి క్రాంతి కుమార్, ఆర్ ప్రవీణ్ భాను, పడాల రాజేష్ కుమార్, కోరం రాజేష్, రామేశ్వరపు సత్యనారాయణ, చాగంటి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి.
- ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహించకూడదు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

మానసిక ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని వివక్షతో చూడకుండా, వారికి కుటుంబ సభ్యులు, సమాజం అండగా నిలవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, అవసరమైన వారికి సహకారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన సమయంలో వైద్యుల సలహా తీసుకోవాలని ఆయన సూచించారు, మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని తెలిపారు. పని ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని చిన్నచూపు చూడకుండా, వారికి కుటుంబ సభ్యులు, స్నేహితులు అండగా నిలవాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొల్లపల్లి కృష్ణ నర్సింగ్ సూపరింటెంట్ జయప్రద, ఏ జి పి లాకాని పద్మ కమల కుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటిపల్లి లోవరాజు, ప్యానల్ న్యాయవాదులు పలివెల సత్యనారాయణ దొమ్మలపాటి సత్యనారాయణ, నందిక కళ్యాణి, సెక్యూరిటీ సూపర్వైజర్ పలివెల శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిని, వైద్య సిబ్బంది నాగన్న, అనూష తదితరులు పాల్గొన్నారు



### వాడపల్లి ఏటిగట్టు రహదారి విస్తరణకు రూ.19 కోట్లు

నిధులు కేటాయించాలని సీఎం, డిప్యూటీ సీఎంను కోరిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వెళ్లే ఏటిగట్టు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని రహదారిని విస్తరించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు.

ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన రూ.6 కోట్లతో పాటు పుష్కర నిధులు, ఇతర నిధులను కలిపి మొత్తం రూ.8 కోట్ల మేర రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయితే భక్తుల రద్దీకి అనుగుణంగా రహదారిని మరింత విస్తరించి అభివృద్ధి చేసేందుకు అదనంగా రూ.19 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ నేపథ్యంలో ఏపీ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి. బాలునాయక్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. రామకృష్ణారెడ్డి, ఈఈ సీతంనాయుడు, డీఈఈ అన్యం రాంబాబుతో పాటు సంబంధిత అధికారులు శనివారం ఏటిగట్టు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారిని ఏపీఆర్ఆర్ఎస్పీ నిధులతో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న రహదారిని సుమారు 5.5 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయడానికి అధికారులు క్షేత్రస్థాయిలో కొలతలు, పరిస్థితులను పరిశీలించారు. రహదారి విస్తరణకు అవసరమైన అంచనాలను రూపొందించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయితే వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా కొంతవరకు పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

## రావులపాలెం-పలివెల రహదారి మరమ్మతులకు రూ.20 కోట్లు

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నిధులు మంజూరు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో కీలకమైన రావులపాలెం బ్రిడ్జి నుంచి వెదిరేశ్వరం మీదుగా పలివెల బ్రిడ్జి వరకు ఉన్న జాతీయ రహదారి ప్రత్యేక మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. జాతీయ రహదారి 216ఈలో రావులపాలెం బ్రిడ్జి నుంచి పలివెల బ్రిడ్జి వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర రహదారి తీవ్రంగా దెబ్బతింది. పలుచోట్ల మెటల్ రోడ్డు పూర్తిగా పాడై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రత్యేక మరమ్మతుల కింద ఈ నిధులను కేటాయించారు. 22.730 కి.మీ నుంచి 27.600 కి.మీ వరకు రహదారి అభివృద్ధికి రూ.10 కోట్లు, 27.600 కి.మీ నుంచి 31.710 కి.మీ వరకు మరో రూ.10 కోట్లు చొప్పున మొత్తం రూ.20 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో దెబ్బతిన్న మెటల్ రహదారిని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. త్వరలో టెండర్లు పిలిచి, మూడు నెలల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయితే వాహనదారుల ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఈ రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను కూడా పూర్తిస్థాయిలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## సన్‌లైట్ హైస్కూల్‌లో ఘనంగా దసరా సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

అమ్మవారి నామస్మరణలు.. చిన్నారుల నృత్యాలు.. సంప్రదాయ వేషధారణలతో అన్నదేవరపేట సన్‌లైట్ హైస్కూల్‌లో దసరా సంబరాలు సందడిగా సాగాయి. పండుగ వాతావరణాన్ని తలపించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. దసరా వేడుకల్లో భాగంగా విద్యార్థులు దుర్గాదేవి అమ్మవారి పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. దుర్గాదేవి రూపంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. పండుగ విశిష్టతను తెలియజేసేలా సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిద్ధు మాట్లాడుతూ, విద్యార్థులందరూ దసరా సెలవులను ఆనందంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పండుగ ప్రాముఖ్యతను తెలుసుకుంటూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయాన్ని గడపాలని సూచించారు.




## పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

### మందపల్లి శనేశ్వర స్వామి ఆలయంలో నిర్మాణ పనులను పరిశీలించిన దేవదాయ శాఖ కమిషనర్

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

గోదావరి పుష్కరాలు-2027ను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానంలో గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నిర్మిస్తున్న తైలాభిషేక మండపం, అన్నప్రసాద భవనం నిర్మాణ పనులను శనివారం సాయంత్రం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను



పరిశీలించిన కమిషనర్.. పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్‌కు పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. కమిషనర్ వెంట దేవదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ వేంద్ర త్రినాథరావు, టెక్నికల్ అడ్వైజర్ సుబ్బారావు, ఎస్ఈ దుర్గేశ్ కుమార్, డీఈ ఉదయ్ కుమార్, డిప్యూటీ స్థపతి సతీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, నేరేడుమిల్లి మహాలక్ష్మి ఏడుకొండలు, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మందపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ సిద్ధంశెట్టి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చింతం విజయకృష్ణ మోహనరావు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా
## వైకాపా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా సాయి ప్రసాద్

-పలువురు ప్రముఖులు అభినందనలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా సాయి ప్రసాద్ ని నియమిస్తూ రాష్ట్ర లీగ అథారిటీ అదేశాలు ఇచ్చారు. శనివారం తాడేపల్లి లో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో నియామక ఉత్తర్వులు అంద జేశారు. సాయి ప్రసాద్ పట్టణంలో రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా, పార్టీ చీఫ్ విప్ గా ప్రతిపక్ష నాయకుడు గా, లీగల్ సెల్ జిల్లా సభ్యులు గా, బార్ అసోసి యేషన్ కి రెండు సార్లు ప్రధాన కార్యదర్శి గాను సేవలందిచారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి క్రుషిచేసిన సాయి ప్రసాద్ పేరును అధిష్టనానికి సిఫారసు చేసిన మాజీ డిప్యూటీ సీఎం, మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం నియోజవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ గార్లకు సాయి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కాగా, సాయి ప్రసాద్ నియామకం పట్ల కోనసీమ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు టీవీ గోవిందరావు, మాజీ చైర్ పర్సన్ గాథంశెట్టి శ్రీదేవి, పట్టణ కన్వీనర్ శ్రీధర్, వైస్ చైర్మన్ లు కోలమూరు శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు మాజీ, అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పిల్లి మురళి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా భారీ అన్నదానం

-గౌతమిశ్వర స్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని తాళ్లపూడి పుష్కర ఘాట్ వీధిలోని పురాతన గౌతమిశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కవల శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మ ప్రచారకులు పరస రాధాకృష్ణ మాట్లాడుతూ మహాలయ అమావాస్యకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పర్వదినాన దేవాలయాల్లో పూజలు నిర్వహించడం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. అన్నదానం ద్వారా భక్తి భావంతో పాటు సేవా దృక్పథం, మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు. గౌతమిశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

### ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ అధ్యక్షుడు కొండబాబు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా సుబ్బారావు (కొండబాబు) మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. అమ్మిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని ఎంపీడీఓను కోరారు. కొండబాబుతో పాటు తాడిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సిద్దన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతికి అధికారుల సహకారం అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# వాడపల్లి దేవస్థానంలో ఏకపక్ష నిర్ణయాలపై అసంతృప్తి?

- చైర్మన్‌కు - పాలకమండలి సభ్యులకు మధ్య పెరుగుతున్న దూరం?.
- సభ్యులతో సంప్రదింపులు లేకుండానే కీలక నిర్ణయాలంటూ ఆరోపణలు.
- దర్శనాల విషయంలో కొత్త నిబంధనలపై సభ్యుల అసంతృప్తి
- ఆలయ ప్రతిష్ఠ, భక్తుల సౌకర్యాలే ప్రాధాన్యంగా ఉండాలంటున్న భక్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి వ్యవహారాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), సభ్యుల మధ్య గత కొంతకాలంగా దూరం పెరుగుతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పాలక మండలి నిర్ణయాలు సమష్టిగా తీసుకోవాల్సి ఉండగా, కొన్ని కీలక అంశాల్లో సభ్యులతో సంప్రదింపులు జరగడం లేదన్న అసంతృప్తి కొందరు సభ్యుల్లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత ఏడాది డిసెంబర్ 30న ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో 18 మంది సభ్యులతో కొత్త ధర్మకర్తల మండలి బాధ్యతలు స్వీకరించింది. ప్రతి శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే వాడపల్లి క్షేత్రంలో పార్కింగ్, క్యూలైన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, దర్శనాల నిర్వహణ తదితర సౌకర్యాల విషయంలో మరింత మెరుగైన చర్యలు చేపడతారని భక్తులు ఆశించారు. ఈ నేపథ్యంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వాడపల్లి క్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**సంప్రదింపులు లేకుండానే నిర్ణయాలా?**

అయితే ఇటీవల కాలంలో పాలకమండలిలోని కొందరు సభ్యులకు, ఛైర్మన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతున్నాయన్న ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా దర్శనాల నిర్వహణకు సంబంధించి తాజాగా తీసుకున్న కొన్ని నిర్ణయాలపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. రెండు రోజుల క్రితం జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించకుండానే, ధర్మకర్తల మండలి సభ్యులకు ఇంతకాలం ఉన్న దర్శనాలకు సంబంధించిన సౌకర్యాలు, అధికారాలను పరిమితం చేసే విధంగా నిర్ణయం తీసుకుని, అనంతరం వాట్సాప్ ద్వారా సమాచారం అందించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలకమండలి సభ్యులందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అంశాన్ని ఏకపక్షంగా నిర్ణయించడం సముచితం కాదని కొందరు సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు సమాచారం.

**'సభ్యులకే నిబంధనలు.. మరికొందరికి మినహాయింపులా?'**

దర్శనాల విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. పాలకమండలి సభ్యులపై ఆంక్షలు విధిస్తూ, మరోవైపు తమకు నచ్చిన వారికి ప్రత్యేక దర్శనాలు కల్పిస్తున్నారన్న ఆరోపణలు కూడా కొందరు సభ్యుల నుంచి వస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు అధికారికంగా ధ్రువీకరణ అవసరమని పలువురు పేర్కొంటున్నారు. ఆలయంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు సిబ్బందితో ఉన్న పరిచయాలను ఉపయోగించుకుని సాధారణ క్యూలైన్లకు భిన్నంగా దర్శనాలు పొందుతున్నారన్న విమర్శలు గతంలోనూ వినిపించాయని, అటువంటి అంశాలపై దృష్టి పెట్టకుండా కేవలం ధర్మకర్తల మండలి సభ్యుల దర్శనాలపైనే ఆంక్షలు




విధించడం ఎంతవరకు సమంజసమని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

**పాలకమండలి అంటే ఒక్కరి నిర్ణయం కాదు!**

ధర్మకర్తల మండలి అనేది సమష్టి నిర్ణయాల వేదికగా ఉండాలని, ఛైర్మన్‌తో పాటు సభ్యుల అభిప్రాయాలకు కూడా సమాన ప్రాధాన్యం ఉండాలని భక్తులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత, సమన్వయం, బాధ్యతాయుత నిర్ణయాలు అత్యంత కీలకమని వారు పేర్కొంటున్నారు. ఒకవైపు భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. మరోవైపు పాలకమండలి అంతర్గత విభేదాలు బయటకు రావడం ఆలయ ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**అభివృద్ధి పక్కనపెట్టి అంతర్గత వివాదాలేనా?**

వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా శాశ్వత ప్రాతిపదికన పార్కింగ్, క్యూలైన్లు, తాగునీరు, పారిశుధ్యం, వసతి, ట్రాఫిక్ నియంత్రణ, దర్శనాల నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. ఇందుకు పాలక మండలి సభ్యులందరినీ భాగస్వాముల ను చేసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని భక్తులు సూచిస్తున్నారు. అయితే అభివృద్ధి కార్యక్రమాల కంటే ఎవరి అధికారం ఎంత? ఎవరికెంత ప్రాధాన్యం? దర్శనాల విషయంలో ఎవరి మాట చెల్లాలి? అన్న అంశాలే చర్చనీయాంశంగా మారితే ఆలయ ప్రధాన లక్ష్యం మరుగున పడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**'అందరికీ ఒకే నిబంధన ఉండాలి'**

దేవుడి దర్శనానికి వచ్చే భక్తుల విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని భక్తులు కోరుతున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది, ప్రైవేటు వ్యక్తులు అనే తేడా లేకుండా దర్శన వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని సూచిస్తున్నారు. పాలక మండలి సభ్యుల గౌరవాన్ని కాపాడుతూ, వారి అధికారాలు, బాధ్యతలపై స్పష్టత ఇవ్వడం ద్వారా వివాదాలకు తెరదించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఛైర్మన్, సభ్యుల మధ్య సమన్వయం లేకపోతే దాని ప్రభావం చివరకు ఆలయ పరిపాలనపైనే పడుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

వాడపల్లి దేవస్థానం ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని పాలకమండలిలో తలెత్తుతున్నట్లు చెబుతున్న విభేదాలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. పాలకమండలి సమావేశాల నిర్వహణ, తీర్మానాల అమలు, దర్శనాల విధానం, ప్రత్యేక దర్శనాల కేటాయింపు తదితర అంశాల్లో స్పష్టమైన విధివిధానాలు రూపొందిస్తే వివాదాలకు అవకాశం ఉండదని వారు పేర్కొంటున్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం, ఎమ్మెల్యే, అధికారులు, పాలకమండలి సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన తరుణంలో అంతర్గత విభేదాలు తెరపైకి రావడం మంచిది కాదని, 'ఛైర్మన్ నిర్ణయం' కంటే 'పాలకమండలి సమష్టి నిర్ణయం'కే ప్రాధాన్యం ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

# ఎన్.హెచ్-42 రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలి..

## - : కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గం మీదుగా వెళుతున్న ఎన్.హెచ్-42 రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. ఈ విషయమై శనివారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి ఎన్.హెచ్-42 రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రత్యేకంగా లేఖను అందించగా, రహదారి విస్తరణకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అనంతపురం - బళ్ళారి రోడ్డులో ఆయా గ్రామ సరిహద్దులయందు తీవ్ర మలుపులు ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తుండడంతో మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.హెచ్-42 (ఆంధ్రప్రదేశ్ / కర్ణాటక సరిహద్దు నుండి అనంతపురము సెక్షన్, కి.మీ 4/350 నుండి 75/600 వరకు) రహదారిని నాలుగు లేన్ల రహదారిగా ఉన్నతీకరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. ప్రస్తుతం, ఈ 71.25 కి.మీ పొడవున్న రహదారి అనేక మెరుగుపరచని అడ్డ, నిలువు వంపులతో రెండు లేన్ల రహదారిగా ఉందన్నారు. ఇది ఎక్కువ జనాభా గల అనేక పరిపాలనా కేంద్రాలు, నివాస ప్రాంతాల గుండా వెళుతుందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రం, ఉరవకొండ నియోజకవర్గ కేంద్రం, ఉరవకొండ, కూడేరు, విడపనకల్లు మండలాలు, 15 గ్రామాల మీదుగా ఎన్.హెచ్-42 రహదారి వెళుతుందని తెలిపారు. 2010లో ఈ మార్గాన్ని రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా



(ఎన్.హెచ్-42) మార్చారన్నారు. ఇది ఎన్.హెచ్-67 పై జోలదరసి (కర్ణాటక) వద్ద ప్రారంభమై, ఉరవకొండ, అనంతపురము, రాప్తాడు, కదిరి, పలమనేరు, కుప్పం గుండా ప్రయాణించి, ఎన్.హెచ్-48 పై కృష్ణగిరి (తమిళనాడు) వద్ద ముగుస్తుందన్నారు. 2015-16లో ఈ మార్గాన్ని పేవ్ షోల్డర్లతో రెండు లేన్లకు విస్తరించారని, అయితే, భౌగోళిక ఆకృతిలో పెద్దగా మెరుగుదలలు లేదా బైపాస్‌ల నిర్మాణం వంటివి చేపట్టలేదన్నారు. ఈ రహదారి అనేక నివాస ప్రాంతాల గుండా నేరుగా వెళుతూ, పదునైన మలుపులను కలిగి ఉండటం వల్ల, ఇది తీవ్రమైన భద్రతా ప్రమాదంగా మారి, ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య పెరగడానికి దారితీసిందన్నారు. ముఖ్యంగా, ఈ నిర్దిష్ట మార్గంలో మొత్తం 10 ప్రమాదకర ప్రాంతాలను అధికారికంగా గుర్తించారని, ఈ రహదారిని తక్షణమే నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని మంత్రి పయ్యావుల కేశవ్ కేంద్ర మంత్రిని కోరారు. ఎన్.హెచ్-42 రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చేందుకు కేంద్రమంత్రి వెంటనే సూత్రప్రాయంగా అంగీకారం తెలపడం జరిగింది. దీంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి.

# పౌరహక్కుల సంఘాల సారధులు డాక్టర్ కె.బాలగోపాల్, ప్రొఫెసర్ యస్. శేషయ్య సేవలు చిరస్మరణీయం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
పౌరహక్కుల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన డాక్టర్ కె. బాలగోపాల్ ప్రొఫెసర్ ఎస్ శేషయ్య సేవలు చిరస్మరణీయమని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి అన్నారు. మానవ హక్కుల వేదిక సారధి డాక్టర్ కే బాలగోపాల్ 17వ వర్ధంతి, పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ ఎస్ శేషయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని విశాల బుక్ హౌస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజాస్వామ్య పరిరక్షణ, పౌర హక్కుల కోసం కృషి చేస్తున్న లాయర్లు విజయ్ కుమార్, జిసి ప్రకాష్, రక్తదాతల కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ శేషయ్య నాలుగు దశాబ్దాలకు పైగా ప్రగతిశీల రాజకీయాలలో చురుకుగా పనిచేశారు మొదట వామపక్ష కార్యకర్తగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసే అనేక కేసులలో నిజనిర్ధారణ కమిటీల ద్వారా నిజాలను బట్టబయలు చేసిన ధైర్యశాలి అలాగే అనంతపురం జిల్లా రాళ్లపల్లి నివాసి ప్రముఖ రచయిత రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ మనవడు డాక్టర్ కే బాలగోపాల్ కావడం విశేషం. బాలగోపాల్ సనాతన ఆచార వ్యవహారాలకు భిన్నంగా ఆలోచన చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న పౌర హక్కులు వాటి పరిష్కారాల వైపే కేంద్రీకరిస్తూ ప్రజల్ని అప్రమత్తం చేసేవారు 15 సంవత్సరాలు పౌర హక్కుల సంఘంలో పనిచేస్తూ తర్వాత కాలంలో మానవ హక్కుల వేదిక స్థాపించి చివరి నిమిషం వరకు ప్రజా సమస్యలపై ఆలోచన చేస్తూనే కన్నుమూసిన త్యాగధనుడని వారు చేసిన కృషిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతరం పై ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా హక్కుల కోసం పనిచేస్తున్న లాయర్లు విజయ్ కుమార్ ని, జిసి ప్రకాష్ ని అమరుల స్మృతిలో అభినందించి ప్రోత్సహిస్తూ శాలువతో సత్కరించి పుస్తకాలను జ్ఞాపికలుగా అందించారు. కార్యక్రమంలో ప్రముఖ పద్య కవి డాక్టర్ అంకె రామలింగమయ్య, జాషువా అవార్డు గ్రహీత నాగలింగమయ్య, జయరాములు, విజయభాస్కర్ రెడ్డి, బాలకృష్ణ, తెలుగు వెలుగు కార్యదర్శి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నివేదిక లోపమా...? అధికారుల నిర్లక్ష్య... లోపమా...!



ప్రజా భూమి యల్లనూరు
మండల పరిధిలోని చిలమకూరు గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన కోడుమూర్తి నుంచి యల్లనూరు కు చేరుకోవాలంటే దాదాపుగా 5 కిలో మీటర్ల దూరం అయితే వ్యవసాయ కూలీలు, రైతులు తమ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లాల్సిందే యల్లనూరు రెవెన్యూ గ్రామానికి సంబంధించిన పొలాలు ఉన్నవి వ్యవసాయ పొలాలకు ఈ రోడ్డు మార్గం ద్వారా వెళ్ళాలి తమ పొలాలకు పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం వ్యవసాయ పనులు నిమిత్తం మోటార్ వాహనాలలో వెళ్లాల్సిందే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఎదురుగా ఏదైనా వాహనం, కానీ వస్తున్నట్లు కనిపిస్తే ఒట్టు... రోడ్డుకి ఇరువైపులా దట్టమైన ముళ్ళ కంపలు ఏపుగా పెరిగిపోవడంతో పాటుగా లోతైన నీటి గుంతలు దారి పొడవునా కంకర తేలడంతో పరిస్థితి ఏంటని ప్రజలను అడగగా వారు చెప్పిన సమాధానం అసలు మా గ్రామానికి ప్రచారాలకు ఓట్లకు తప్ప మా గ్రామం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,ఏ మాత్రం రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచన రాకపోవడం, వెనుక అసలు కారణమేంటో అంతు చిక్కడం లేదని, ప్రాణాపాయస్థితిలో ఆంబులెన్స్ సరైన సమయానికి చేరుకోవాలన్నా కూడా ఇబ్బందికరంగానే ఉంది అదేవిధంగా ఇక్కడి నుంచి ప్రతి రోజు విద్యార్థుల స్కూల్ బస్సు విద్యార్థులతో వెళుతుంది పిల్లల అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని స్కూలుకు వెళ్లాల్సిన పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కిలోమీటర్ల రోడ్డు మార్గాలు ప్రజలకు ఏర్పాటు చేశారు అయితే ఇక్కడ సరైన రోడ్డు మార్గం నివేదికను సంబంధిత అధికారులు పంపించడం లేదా అన్న అనుమానాలు కూడా గ్రామస్తుల్లో సందేహం ఉత్పన్నమయ్యే విధంగా సంబంధిత అధికారులు వ్యవహరించే తీరు చాలా బాధాకరం ఇక వర్షాకాలం అయితే ఎంతోమంది వాహనదారులు కిందపడి గాయాలతో బయటపడ్డారు ఎవరికి ఏ ప్రాణ నష్టం జరగలేదు ఒకవేళ జరిగితే ఆ వ్యక్తి యొక్క కుటుంబ పోషణ, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులకు అధికారులు బాధ్యత వహిస్తారా చెప్పండి అంటూ.. వారు కన్నీటి ద్వారా వారి బాధను వ్యక్త పరచడం జరిగింది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాత రోడ్డు తొలగించి కొత్త రోడ్డు మార్గం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరడమైనది.

# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నేతల ఆర్థిక చేయూత

## రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత -- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

ప్రజా భూమి శింగనమల
ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మాజీ ఎంపీటీసీ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్థిక సహాయం అందించారు.శింగనమల-2 మాజీ ఎంపీటీసీ కప్పల ఉమాదేవి.భర్త,కప్పల నారాయణస్వామి.అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి,కుటుంబాన్ని,ఆదుకునేందుకు నాయకులు ముందుకొచ్చారు.తరిమెల కంచిరెడ్డి ఫౌండేషన్ తరఫున రూ. 10,000, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి బొమ్మన శ్రీరాం రెడ్డి రూ. 5,000, పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకట రాముడు రూ. 5,000 కలిపి మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారాయణస్వామి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబం కష్టకాలంలో ఒంటరిగా లేదని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు. పార్టీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ దిద్దుకుంట భాస్కర్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు అప్పేచెర్ల అబ్దుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షుడు బెస్త గోపాల్, కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి, జెల్లి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ నాయక్, ఎం. వీరాంజనేయులు, చింటూ, పెద్ద రంగయ్య, అలీ భాష తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కుల పరిరక్షణ కోసం ప్రజా సంఘాల నిరసన

## ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి- ఎస్. సూరీ

ప్రజాభూమి, పుట్లూరు.
అనంతపురం జిల్లా పుట్లూరు మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో ఓటు హక్కుల పరిరక్షణ కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ నిరసనలో ఎన్నికల ప్రధాన కమిషనర్ దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయన వెంటనే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. సూరి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బీజేపీ



ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కు లేకపోతే ప్రజలు తమ అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా పాలకులకు తెలియజేసే ముఖ్యమైన అవకాశాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా నుంచి ఓట్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్. సూరి డిమాండ్ చేశారు. ఓటు హక్కుల పరిరక్షణ కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, సీఐటీయూ, కేవీపీఎస్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఓటు హక్కులను పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఓటు హక్కులను పరిరక్షించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడి ఓట్ల తొలగింపు పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి. పెద్దయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి జి. వెంకట చౌదరి, బి. భాస్కర్ రెడ్డి, కేవీపీఎస్ మండల కార్యదర్శి కె. నాగభూషణం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జె. పెద్దయ్య, రఘువీరా, టి. ఆదినారాయణ, రామా తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

## -అంబేద్కర్ సర్కిల్‌లో వామపక్ష కార్మిక సంఘాల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్
దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను విస్మరిస్తోందని వామపక్ష పార్టీల ట్రేడ్ యూనియన్ నాయకులు విమర్శించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీల పిలుపు మేరకు శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి వీఆర్ రాము, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి గిరీష్, ఏఐయూటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషనర్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి ఓటు వేయని వర్గాలను లక్ష్యంగా చేసుకుని వలస కార్మికులు, పేదలు, దళితులు, మైనార్టీల ఓటు హక్కును దెబ్బ




తీసేలా ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ పేరుతో పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, ఓటరు కార్డు, రేషన్ కార్డులు ఉన్నప్పటికీ, పాత రికార్డులు సమర్పించాలని నిబంధనలు విధించడం ద్వారా సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, పేదలు, వలస కార్మికులు, అణగారిన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ పక్షపాతానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధారెడ్డి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, సీఐటీయూ పట్టణ కో-కన్వీనర్ రామకృష్ణ, రంగమ్మ, మోహన్, ఏఐయూటీయూసీ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగనాయకులు, ఎస్‌యూసీఐ నాయకులు హరి, ప్రసన్న, సంజీవరాయప్ప,రమేష్, మీరా ఖాన్, స్వప్న పాల్గొన్నారు.

# డిజిటల్ గుర్తింపు కార్డులతో కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు

## -పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలను మరింత క్రియాశీలవంతంగా పాల్గొనేలా వైకాపా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర మున్సిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అసిఫుల్లా పేర్కొన్నారు. శనివారం పలు వార్డుల్లో వైకాపా కార్యకర్తలకు డిజిటల్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు, అభిమానులకు గుర్తింపు కల్పించడం, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని నమోదు చేయడం ఈ డిజిటల్ గుర్తింపు కార్డుల పంపిణీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యకర్తలతో పార్టీ అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 2026 సంవత్సరపు డిజిటల్ గుర్తింపు కార్డుల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా న్యూ హస్నాబాద్ వార్డు కమిటీ అధ్యక్షులుగా అయ్యహుల్లా, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్ జిలాన్, కోడిపల్లి ఆసిఫ్, ప్రధాన కార్యదర్శిగా పైరస్ ఖాన్ లను నియమించారు. అనంతరం కార్యకర్తలకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 67 వారాలు పూర్తి చేసుకున్న అన్నదానం కార్యక్రమం

## -కార్యనిర్వాహకులు జె రామ్ చరణ్ యాదవ్



ప్రజా భూమి శింగనమల
శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డు క్రాస్ లో శ్రీ ఋష్య శృంగమహాముని మరియు శ్రీ రంగరాయలు వారి ఇరువురి జ్ఞాపకార్థంగా 67వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జె. రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 67 వారాలు అన్నదాన కార్యక్రమానికి



సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజు అన్నదాత అనంతపురం నగరానికి చెందిన స్వామివారి భక్తుడు నయారా పెట్రోల్ బంక్ గుత్తి రోడ్డు ఓనర్ ముద్దిరెడ్డి అశ్వర్థ రెడ్డి శ్రీ ఋష్య శృంగ మహాముని జ్ఞాపకార్థం స్వామి వారికి పూజాకార్యక్రమాలు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు వారికి స్వామివారి స్వామివారి చిత్రపటం నుంచి సన్మానించడం జరిగింది

# సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం తగదు

## నారాయణ, భాష్యం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల, భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల, భాష్యం పాఠశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అనుదీప్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల, భాష్యం పాఠశాల యాజమాన్యాలపైన విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన సెలవులను కూడా అమలు చేయకుండా నిరంతరం తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు విశ్రాంతి, మానసిక ప్రశాంతత కూడా అవసరమని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో తరగతుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం, వారి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే విధంగా వ్యవహరించడం తగదన్నారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కోరారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు విద్యార్థి సంఘాలు నిరంతరం పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బద్రీనాథ్, నాగేంద్ర, కృష్ణ, నందీష్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## 2029 ఎన్నికలు బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి

### - కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి మాజీ జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి



ప్రజాభూమి, చక్రాయపేట

2029లో జరగనున్న ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఇండియా కూటమి తీసుకున్న నిర్ణయంతో తాను ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఈవీఎంల ద్వారా నిర్వహించే ఎన్నికలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాలంటే బ్యాలెట్ పేపర్ల విధానాన్ని అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. ఈవీఎంల వినియోగంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, వాటి కారణంగానే వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారాన్ని కోల్పోయారని శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడం ముఖ్యమని పేర్కొంటూ, 2029 ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పెన్నానదిలో చెత్త డంపింగ్.. కలుషితమవుతున్న జలాలు!



ప్రజాభూమి, సిద్ధవటం: రైతుల పంట పొలాలకు జీవనాడిగా ఉన్న పెన్నా నది చెత్త కుప్పలతో కలుషితమవుతోంది. మండలంలోని కడపాయపల్లె సమీపంలో నదిలోనే చెత్తను డంపింగ్ చేస్తుండటంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు వినియోగించే నీరు కలుషితమై అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కడపాయపల్లె, లింగంపల్లె గ్రామాల్లో ఒక్కొక్కటి రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. కేంద్రాల్లో చెత్తను వేయకుండా వదిలేయడంతో అవి ముళ్లపొదల మధ్య చిక్కుకున్నాయి. గ్రీన్ అంబాసిడర్లు చెత్తను సమీపంలోని పెన్నానదిలో వేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నదిలోని చెత్తను తొలగించడంతో పాటు, చెత్తను సంపద తయారీ కేంద్రాల్లోనే వేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా, పెన్నానదిలో చెత్త వేయకుండా నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ చెత్తను ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల్లోనే వేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలి

### - ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రాజ్యసభ మాజీ సభ్యుడు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలతో పాటు స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలని కోరారు. శనివారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలని పేర్కొన్నారు. అలాగే, 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 12వ షెడ్యూల్‌లోని 18 అంశాలకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు సమర్థంగా పనిచేసి స్వయంపాలన సాగించాలంటే తగిన విధులు, నిధులు, అధికారాలు అవసరమని తులసిరెడ్డి అన్నారు. దివంగత రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, స్వర్గీయ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిందని గుర్తుచేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి దసరా ఉత్సవాలు

### - 11 నుంచి 21వ తేదీ వరకు శ్రీ వాసవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నేటి నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రతిరోజూ ఉదయం అమ్మవారికి తోమాల అలంకరణ, ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం వాసవి మాతను వివిధ అవతారాల్లో అలంకరించి రాత్రి 7 గంటల నుంచి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**రోజువారీ అలంకారాలు.. ప్రత్యేక పూజలు**

11వ తేదీ సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి, రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాల్లో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. 12న శ్రీ గజలక్ష్మి దేవి, 13న సాయంత్రం అంబాభవాని దేవి, రాత్రి శ్రీ అన్నపూర్ణ దేవి, 14న శ్రీ జయలక్ష్మి దేవి, 15న సాయంత్రం శ్రీ వనవిహారిణి దేవి, రాత్రి శ్రీ మోహినీ దేవి అలంకారాలు ఉంటాయి. 16న ఉదయం బిందెసేవ, రాత్రి శ్రీ సరస్వతీ దేవి, 17న సాయంత్రం శ్రీ మీనాక్షి దేవి, రాత్రి శ్రీ పార్వతీ దేవి అలంకారాల్లో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. 18న దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారం, 19న ఉదయం చండీహోమం, పూర్ణాహుతి, రాత్రి శ్రీ భువనేశ్వరి దేవి అలంకారం నిర్వహించనున్నారు. 20న సాయంత్రం శమీవృక్ష దర్శనం, రాత్రి 9 గంటలకు శ్రీ విజయలక్ష్మి దేవి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 21న ఉదయం వసంతోత్సవం, రాత్రి పాన్పుసేవ అలంకారాలతో ఉత్సవాలు ముగియనున్నాయి.

**భక్తులకు ఏర్పాట్లు**

ఉత్సవాల సందర్భంగా అర్చకులు శాకల్య నరసయ్య నేతృత్వంలో జపహోమాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, తీర్థప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ, స్వాగత ముఖద్వారాలు, పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలోని ప్రధాన రహదారుల్లో నవదుర్గల కటౌట్లు ఏర్పాటు చేసి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. ఉత్సవాలకు మండల, జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ, పలువురు ప్రముఖులను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మాధవరం-1 వాసవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

- ఈ నెల 11 నుంచి 21 వరకు ఉత్సవాలు..
- రోజుకో అలంకరణలో అమ్మవారికి విశేష పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీన దీక్షాబంధన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమై, 21వ తేదీన అమ్మవారి ప్రత్యేక అలంకరణతో ముగుస్తాయని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి, భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పండుగ రోజుల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలను భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు మల్లికార్జున, నారాయణ, శ్రీనివాసులు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: అతికారి క్రిష్ణ

### -కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం



ప్రజాభూమి, సిద్ధవటం: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తనపై నమ్మకంతో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించడం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన నాయకుడు అతికారి క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఐదు మంది సపోర్ట్ టీం నాయకులు, 32 మంది సేవాదళ్ సభ్యులతో పాటు ఇతర సమన్వయకర్తలను కలుపుకొని సమష్టిగా పనిచేస్తామని చెప్పారు. పార్టీ అధినేత ఎవరికి పోటీ చేసే అవకాశం కల్పించినా, వారి విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పూర్తి స్థాయి ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఎలాంటి భేదభావాలు లేకుండా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జనసైనికులకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని అతికారి క్రిష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో టెండర్లు

### - వివిధ రకాల సామగ్రి సరఫరాకు ఈ నెల 22న నిర్వహణ

ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో వివిధ రకాల సామగ్రి సరఫరాకు ఈ నెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు ఈ-టెండర్లు, సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు. టెండర్ల ద్వారా వస్త్రాలు, ప్లంబింగ్ సామగ్రి, స్టేషనరీ, ఎలక్ట్రికల్ సామగ్రి, ప్రింటింగ్, ఎంపీ ఫారాలు, ఫ్లెక్సీ బోర్డులు, మామిడి తోరణాలు, అరటి పిలకలు, అరటి ఆకులు సరఫరా చేసే హక్కులతో పాటు వివాహాలు, శుభకార్యాలకు వంట పాత్రలు, షామియానాలు, టేబుళ్లు, కుర్చీలు, లడ్డూ బాక్సులు, శానిటేషన్ సామగ్రి సరఫరా హక్కులకు టెండర్లు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

### ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి - వైకాపాను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ - బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. శనివారం పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యలను సావధానంగా విని వారి అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోందని తెలిపారు. ఇది రైతుల ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు సత్తార్‌ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



ప్రజాభూమి,పులివెందుల

వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్తార్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం చికిత్స అనంతరం నగరంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసులు రెడ్డి, కడప కన్వీనర్ జకరయ్య, జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు తదితరులు సత్తార్‌ను శనివారం కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్టీ కార్యక్రమాల్లో గతంలో చురుకుగా పాల్గొన్న సత్తార్ త్వరగా కోలుకొని, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైత్రి లేఅవుట్ రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం - వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల,

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి శనివారం మైత్రి లేఅవుట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో నెలకొన్న రోడ్డు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను స్వయంగా పరిశీలించిన మనోహర్ రెడ్డి రోడ్డు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకు లు నరసింహారెడ్డి, సురేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మోట రాజశేఖర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ రాద్ధాంత రాజకీయాలు మానుకోవాలి

### - ప్రజాతీర్పును గౌరవిస్తూ ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోవాలి

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాద్ధాంత రాజకీయాలు మానుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎదురవుతున్న పరాజయాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైన ప్రతిసారీ ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితాను నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ, ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోవాలని హితవు పలికారు. ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ చాలా కాలంగా అధికారానికి దూరంగా ఉండటానికి గల కారణాలను గుర్తించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థలపై విమర్శలు మానుకుని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా వ్యవహరించాలని గాలి హరిప్రసాద్ హితవు పలికారు.

## శ్రీ దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు

### - ఈ నెల 11 నుంచి 20 వరకు ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు

### - ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని సాయినగర్ వెలసిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి వివిధ అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. శ్రీ దుర్గమ్మ ఆలయంలో ఈ నెల 11న శ్రీ శైలపుత్రి దేవి అలంకారంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 12న బ్రహ్మచారిణి దేవి, 13న చంద్రఘంటాదేవి, 14న కూష్మాండ దేవి, 15న స్కందమాత దేవి, 16న కాత్యాయనీ దేవి, 17న కాలరాత్రి దేవి, 18న మహాగౌరి దేవి, 19న సిద్ధిదాత్రి దేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 20న విజయదశమి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు, సాయంత్రం 5 గంటల నుంచి శ్రీ దుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి అభిషేకాలు, సాయంత్రం 5 గంటల నుంచి అలంకార పూజలు జరగనున్నాయి. మహోత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కోరారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహించొద్దు

### - ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలి

### - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, ఈ సెలవులను అన్ని పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి సూచించారు. దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహించడం, విద్యార్థులను తరగతులకు హాజరుకావాలని ఒత్తిడి చేయడం వంటివి చేస్తే, సంబంధిత పాఠశాలల యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యార్థులకు పండుగ సెలవులను పూర్తిస్థాయిలో అందించి, వారి విశ్రాంతికి, ఆనందానికి ప్రాధాన్యత ఇవ్వాలని పాఠశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించే పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతానికి పైగా సీట్లు: చంద్రబాబు ప్రకటన

### వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం జరిగింది: గంజి సుబ్బరాయుడు



ప్రజాభూమి, సిద్ధవటం: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలను అడ్డుకుని ఏకగ్రీవాలు చేసుకున్నారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతానికి పైగా సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయమన్నారు. మండలంలోని మాధవరం-1 ఎస్‌కేఆర్ నగర్‌లోని తన నివాసంలో శనివారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో చాణిక్య సర్వేలో రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పనితీరుకు ప్రథమ స్థానం లభించడం శుభపరిణామమన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఐక్యంగా పనిచేసి వైసీపీని ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం సూచించిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇచ్చి బీసీలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా సాగుతుంటే వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని విమర్శించారు. వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారం మానుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని గంజి సుబ్బరాయుడు పేర్కొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి తుడా సమగ్ర ప్రణాళిక

- నాలుగు నియోజకవర్గాల అభివృద్ధే తుడా లక్ష్యం • ప్రజావసరాలకు అనుగుణంగా పనులు
- తుడా చైర్మన్ డా.డాలర్స్ దివాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంతో పాటు నాలుగు నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తుడా ద్వారా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పార్కింగ్ వంటి ప్రజా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, నగర పరిసరాల్లో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 19 కిలోమీటర్ల మేర ఎనిమిది మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. శెట్టిపల్లిలో 80, 100 అడుగుల వెడల్పుతో రహదారులు నిర్మిస్తున్నామని, లేఅవుట్‌ను మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దామినేడు ప్రాంతంలోనూ ప్రజలకు అవసరమైన రహదారి సదుపాయాలు కల్పిస్తామన్నారు. తిరుచానూరు




పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి టీటీడీ నిధులతో రూ.90 కోట్ల వ్యయంతో 2.5 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. యాత్రికుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్, అన్నదాన కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్యాణి డ్యామ్ నుంచి రంగంపేట, కొటాల, ఐతేపల్లి మీదుగా 6.8 కిలోమీటర్ల మేర 100 అడుగుల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. పేరూరు చెరువు నుంచి తుమ్మలగుంట మీదుగా అవిలాల ట్యాంకుకు నీటిని సరఫరా చేసేందుకు రూ.30 కోట్లతో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తుడా టవర్స్ నిర్మాణాన్ని వేగవంతం చేశామని, మరో రెండు, మూడు నెలల్లో వాణిజ్య దుకాణాలు, నివాస సముదాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మొదటి విడత పనులు జరుగుతున్నాయని, డిసెంబర్ నాటికి రెండో విడతలో మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని చెప్పారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి నగరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఘన స్వాగతం పలకాలని వ్యాపారులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో తుడా వద్ద సుమారు రూ.450 కోట్ల నిధులు ఉన్నప్పటికీ ప్రజోపయోగ పనులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుతం నిధుల కొరత ఉన్నప్పటికీ తుడా ఛైర్మన్, అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఐతేపల్లి--రంగంపేట రహదారికి మొదటి విడతగా రూ.49 కోట్లు, రెండో విడతగా రూ.46 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ రహదారులతో పాటు ఇతర బైపాస్ రోడ్ల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల అభివృద్ధికి, భూముల విలువ పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, చట్టపరమైన అడ్డంకులు ఎదురైనా బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పులివర్తి నాని తెలిపారు. తిరుపతి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి యాత్రికులకు, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ తెదేపా మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, పేరూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# నూతన డీఎస్పీ బి. పావనికి జనసేన నాయకుల ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి. పావని ని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించనున్న డీఎస్పీ బి. పావనికి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమవంతు సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు తోట గణేష్ ,జనసేన నాయకులు కావలి శివకుమార్ జనసేన నాయకులు బలిజ సేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ (దుమ్ము రాయల్) దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల రుణం తీర్చుకోండి -: మాతానందగిరి స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని శ్రీమాతాంగి పీఠాధిపతి మాతానందగిరి స్వామి అన్నారు శనివారం మహాలయ అమావాస్య పురస్కరించుకొని తిమ్మరాజు పల్లి సమీపంలోని పితృదేవతల స్మారక





క్షేత్రంలో సామూహిక పితృ తర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరిచి పోయే ఈరోజుల్లో తరతరాలుగా ఉన్న పితృదేవతల రుణం తీర్చుకునేందుకు ఉన్నతమైన ఆలోచనతో పితృదేవతల స్మారకార్థం క్షేత్రాన్ని నెలకొల్పాలని ఆశయంతో పితృదేవతల స్మారక క్షేత్ర నిర్మాణానికి నాంది పలకడం ప్రముఖ న్యాయవాది సామాజిక సమరసత వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు మోమిడి లీలా కృష్ణ దంపతులు గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు అంతేకాక కార్యక్రమానికి వచ్చిన వక్తులు కూడా లీలా కృష్ణ చేస్తున్న బహుత్తర కార్యక్రమాన్ని అభినందించారు గతంలో ముని వాహన సేవ, వైకుంఠ ప్రాప్తి చెందిన తల్లిదండ్రులు, పూర్వీకులు, గురువులు ,పెద్దలు, బంధువులకు జల తర్పణాలు ,పిండ ప్రధానాలు చేసారు అనంతరం శ్రీ స్వరమాధురి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆమూరి సుబ్రహ్మణ్యం దంపతులు ధార్మిక రత్న పురస్కారాన్ని మోమిడి లీలా కృష్ణ దంపతులకు ప్రధానం చేశారు అనంతరం కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ఘనంగా సత్కరించారు ఇందులో భాగంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అన్నప్రసాద వితరణ చేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచేప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చక్రపాణిఆదేశాలమేరకు "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" పురస్కరించుకుని తిరుపతి జిల్లా రేణిగుంటలోని వేణుగోపాలపురం ప్రాంతంలో ప్రజలకు మానసిక ఆరోగ్యంపై ప్రజలకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, మానసిక ఒత్తిడిని అధిగమించే మార్గాలు, కుటుంబ మరియు సామాజిక సంబంధాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరంపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనదని,నిరాశ, ఆందోళన,అధిక ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందులు,ఉద్యోగ ఒత్తిడి,ఒంటరితనం వంటి పరిస్థితులు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని చిన్నచూపు చూడకుండా, వారి అనుభవాలను ఓపికగా వినడం, ఆప్యాయతతో మాట్లాడటం,అవసరమైన సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

టెలి-మానస్ 14416 -- మానసిక ఆరోగ్య సహాయం కోసం

మానసిక ఒత్తిడి లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు కేంద్ర ప్రభుత్వ టెలి-మానస్ మానసిక ఆరోగ్య సహాయ సేవ 14416 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ సేవ ద్వారా మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు,అవసరమైన సహాయం పొందవచ్చని వివరించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2026 ఇతివృత్తమైన "అనుభవాలను వినాలని నిజమైన స్వరాలు, నిజమైన మార్పు" అనే సందేశానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒమేగా ఆసుపత్రి డాక్టర్ ఖలీద్, సూపర్వైజర్ సరస్వతి, ఎఎన్ఎం రేవతి, ఆశాకార్య కర్తలు చంటిపిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల తరలింపుపై ఫిర్యాదు. ఎక్సైజ్ సీఐ నరస నాయుడు తనిఖీ!

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

వామపక్షాల ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో పరిశీలన. ఉన్నతాధికారులకు నివేదిక.




జనావాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాలను తరలించాలని వామపక్ష నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎక్సైజ్ సీఐ నరస నాయుడు శనివారం సంబంధిత సిబ్బందితో కలిసి మద్యం దుకాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా సీఐ నరస నాయుడు మాట్లాడుతూ.. ప్రాథమిక పరిశీలనలో మద్యం దుకాణం ప్రభుత్వ జీవో, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. అయినప్పటికీ, వామపక్షాల ఫిర్యాదు, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పూర్తి వివరాలతో నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

# స్థానికతలో గెలుపే లక్ష్యం.. ఐక్యతే బలం!

- వార్డు నుంచి జడ్పీటీసీ వరకు ప్రతి ఎన్నికా ప్రతిష్టాత్మకం • మఠం భూముల ఆక్రమణ.. పేదలపై వసూళ్ల దందా!
- స్థానిక సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి • వైఎస్సార్‌సీపీ నేతలకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

స్థానిక సమరానికి సమాయత్తం కావాలని.. గెలుపే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వరకు ప్రతి ఎన్నికనూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. పోటీకి సిద్ధమయ్యే అభ్యర్థులు నామినేషన్లకు అవసరమైన ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలంలో మూడో రోజు పర్యటనలో భాగంగా శనివారం పేరూరు, గాంధీపురం, లింగేశ్వరనగర్, సాయినగర్, పుదిపట్ల, చెర్లోపల్లి, వెంకటపతినగర్, పెరుమాళ్ల పల్లి, మల్లవరం పంచాయతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలోకి దించి విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఎదురైనా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.







**మఠం భూముల ఆక్రమణ.. పేదలపై వసూళ్ల దందా!**

గాంధీపురం పంచాయతీ పరిధిలో జరిగిన సమావేశంలో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఏళ్ల తరబడి ఖాళీగా వున్న మఠం భూములను గత రెండేళ్లుగా టీడీపీ నాయకులు ఆక్రమిస్తున్నారని హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. పేదలు తమ ఆధీనంలో పెట్టుకున్న ఇళ్ల స్థలాలను సైతం ఆక్రమణలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే పేదల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ మీటర్లు, పన్నులు, నిరభ్యంతర ధ్రువపత్రాల పేరుతో వేర్వేరుగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికీ వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**వైఎస్సార్‌కు నివాళి.. నేతలకు గుర్తింపు కార్డులు**

పేరూరు గ్రామ పంచాయతీలో సమావేశం ప్రారంభానికి ముందు దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# పేదల కొట్టుపైనే పిడుగు...పెద్దల ఆక్రమణలపై ఎందుకు నీ మౌనం..?

- నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్ గారు ఇదేం పాలనయ్య..?
- ఎన్‌హెచ్--71 వెంబడి ప్రభుత్వ స్థలాలపై ఆరోపణలు...వసూళ్ల వ్యవహారంపైనా అధికారులు విచారణ జరపాలి..!
- నిబంధనలు పేదలకేనా....డబ్బు,పలుకుబడి ఉన్నవారికి వర్తించవా..!
- నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ పై సారిత్రక విమర్శలు..!




ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట).

నాయుడుపేట మున్సిపాలిటీలో ఆక్రమణల తొలగింపు, చిరు వ్యాపారులపై చర్యలు,వివిధ రకాల వసూళ్ల వ్యవహారాలపై వినిపిస్తున్న ఆరోపణలు ఇప్పుడు ప్రజల్లో నుండి బలంగా చర్చనీయాంశంగా మారాయి... చిన్నపాటి షెల్టర్ ఏర్పాటు చేసుకున్న నిరుపేదపై తక్షణ చర్యలు తీసుకుంటున్న నాయుడుపేట మున్సిపల్ యంత్రాంగం, కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయన్న ఆరోపణలపై అదే వేగంతో ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి...అవార్డులు, ప్రశంసలు అందుకోవడం కంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు న్యాయం చేయడమే అధికారుల అసలైన బాధ్యతని పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

**-ఒకరికి గంటల్లో చర్య.. మరొకరికి ఏళ్ల తరబడి వెనులుబాటా..?**

జీవనోపాధి కోసం అప్పులు చేసి చిన్న షెల్టర్ ఏర్పాటు చేసుకున్న ఓ నిరుపేద వ్యక్తి నిర్మాణాన్ని మరుసటి రోజే తొలగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అదే సమయంలో ట్రినిటీ ఆసుపత్రి నుంచి తుమ్మూరు టిటిడి కళ్యాణ మండపం వరకు వరకు జాతీయ రహదారి--71 పరిసరాల్లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు ఉన్నాయన్న ఆరోపణలు అధికారుల దృష్టికి వస్తున్నా చర్యలు ఎక్కడన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి... రేకుల షెడ్లు,శాశ్వత నిర్మాణాలు ఏర్పాటు చేసి వినియోగిస్తున్నట్లు చెబుతున్న స్థలాలపై ప్రభుత్వాధికారులు సర్వే నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది...ఆక్రమణలు నిర్ధారణ అయితే హోదా, పలుకుబడితో సంబంధం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.. పేదల విషయంలో చూపుతున్న వేగం పెద్దల విషయంలోనూ కనిపించాలి.

**-వసూళ్లకు అధికారిక అనుమతులు ఉన్నాయా..?**

స్వర్ణముఖి నది నుంచి ఇసుక తీసుకువచ్చే ఎద్దుల బండ్ల వద్ద మున్సిపాలిటీ పేరుతో రోజుకు వక ఎద్దుల బండికి రూ.20 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలుబలంగా వినిపిస్తున్నాయి... అలాగే బీఫ్ మార్కెట్ వద్ద ప్రతి ఆదివారం రూ.200 చొప్పున రశీదులు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలువ్యక్తమవుతున్నాయి..ఈ వసూళ్లకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా? వసూలైన మొత్తం మున్సిపల్ ఖాతాల్లో జమ అవుతోందా? రశీదులు చట్టబద్ధమైనవేనా.అన్న ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి...ప్రతి రూపాయికి లెక్క ఉండాల్సిన ప్రజాధన వ్యవహారాల్లో పారదర్శకత తప్పనిసరి. వేలం పాటల నుంచి అభివృద్ధి పనుల వరకు అధికారులు తనిఖీ చేయాలి..చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటిస్తున్నారా.

**-వేలం పాటలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా..?**

అభివృద్ధి పనుల బిల్లులు, కాంట్రాక్టుల వ్యవహారాల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షణ జరుగుతోందా? అనే అంశాలపై సమగ్ర తనిఖీ అవసరం.. మునిసిపాలిటీ అధికారులు కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి...ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి....జిల్లా ఉన్నతాధికారులకు సవాల్‌గా మారిన ఈ వ్యవహారం నాయుడుపేట మున్సిపాలిటీలో వస్తున్న ఆరోపణలు కేవలం ఒక షెల్టర్ తొలగింపుతో ముగిసిపోయే అంశాలు కావు... ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పేదల జీవనోపాధి, ప్రజాధన వసూళ్లు, మున్సిపల్ పరిపాలనలో పారదర్శకతకు సంబంధించిన ప్రశ్నలివి.. తిరుపతి జిల్లా కలెక్టర్, సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలనీ ప్రజల డిమాండ్ చేస్తున్నారు.. ఎన్‌హెచ్--71 పరిసరాల్లోని ప్రభుత్వ స్థలాలపై సర్వే నిర్వహించాలి..వసూళ్ల రశీదులు, వేలం పాటల రికార్డులు, అభివృద్ధి పనుల ఫైళ్లను తనిఖీ చేయాలి. అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం...పేదలకు మరో న్యాయమా? అన్న ప్రశ్నకు మున్సిపల్ యంత్రాంగం తన చర్యలతో సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది...ఆరోపణలపై మున్సిపాలిటీ కమిషనర్ వివరణ ఇవ్వాలి..తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...ప్రజలకు జవాబుదారీతనం లేని పరిపాలనపై ఉన్నతాధికారులు మౌనంగా ఉండకూడదని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# బి.మఠంలో ముమ్మరంగా జరుగుతున్న వైసిపి కార్యాలయం పనులు

ప్రజాభూమి- బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బన్నూరి కృష్ణమూర్తి కాంప్లెక్స్ లో వైయస్సార్సీపి పార్టీ కార్యాలయం ఏర్పాటు పనులను శనివారం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,కడప జిల్లా వైయస్సార్సీపి విశ్వబ్రాహ్మణ విభాగం అధ్యక్షులు గొడ్లవీటి సుబ్రమణ్యం,జిల్లా ఆర్టిఐ వింగ్ కార్యదర్శి బి.ఎస్.నారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మనోహరాచారి,చంద్ర ఓబుల్ రెడ్డి,లెక్కల రమణారెడ్డి, దరిమిశెట్టి వీరాంజనేయులు తదితరులు పరిశీలించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

ఆదివారం 11 అక్టోబరు 2026

# అంగన్వాడీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే..**

**అర్హులైన నిరుపేదలకు సొంత ఊర్లోనే ఇంటి స్థలాలు.. త్వరలోనే ప్రత్యేక జీవో విడుదల..**

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని స్పష్టం చేశారు. స్థానిక ఎంఎస్ఆర్ కల్యాణ మండపంలో తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి ట్రేడ్ యూనియన్ నాయకులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే నాని హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు చేతులెత్తి నమస్కరిస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ వేదిక వద్దకు సాగారు.





**అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక వెసులుబాట్లు:**

ముందుగా సమావేశంలో తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు తల్లికి వందనం నిమిత్తం ప్రత్యేక జీవో జారీ చేసిందని, వేసవి సెలవులతో పాటు మెడికల్ లీవులు మంజూరు చేసిందని వివరించారు. 55 ఏళ్లు నిండి వయస్సు సహకరించని వారికి స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) చేసుకునే సదుపాయం కల్పించారని, గౌరవ వేతనాల పెంపునకు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం శుభవార్త అందించనుందని పేర్కొన్నారు.

**అంగన్వాడీ కేంద్రాల్లో రాజకీయాలు చేయను -- ఎమ్మెల్యే నాని:**

ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రసంగిస్తూ.. ఎన్నికల వేళ తనకు అండగా నిలిచిన మహిళలందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. తన సతీమణి పులివర్తి సుధారెడ్డి స్వయంగా వచ్చి అంగన్వాడీల సమస్యలు వినాల్సి ఉన్నప్పటికీ, కుటుంబ బాధ్యతలు, మనవడి పనుల కారణంగా రాలేకపోయారని తెలిపారు. వచ్చే నెల నుంచి ఆమె స్వయంగా గ్రామాల్లో పర్యటిస్తారని, స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం అంగన్వాడీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా రాజకీయాలు చూపించలేదని, చిన్నపిల్లలను కన్నబిడ్డల్లా సాకుతున్న మహిళా సిబ్బందిని ఎన్నడూ ఇబ్బంది పెట్టలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటీవల భర్తీ చేసిన 62 అంగన్వాడీ పోస్టులను ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా అర్హులకే కేటాయించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు సమ్మెలు చేసినప్పుడు తాను, తన సతీమణి అండగా నిలబడ్డామని, ఇప్పుడు కూడా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

**సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు కొండంత అండ:**

రాష్ట్రం తీవ్ర లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. పెంచిన పింఛన్లను ఒకటో తేదీనే అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూళ్లలో చదివే అర్హులైన పిల్లలందరికీ తల్లికి వందనం వర్తింపజేస్తున్నామని పేర్కొన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ కోతలు లేకుండా అదనపు బడ్జెట్ భరించి కొనుగోలు చేస్తున్నామని, ఇంత కష్టంలోనూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీల వేతనాల పెంపు కూడా కచ్చితంగా జరుగుతుందని భరోసా ఇచ్చారు.

**అర్హులందరికీ సొంత గ్రామంలోనే ఇంటి స్థలాలు:**

గత ఐదేళ్లలో నియోజకవర్గంలో రౌడీయిజం, అక్రమ కేసులు రాజ్యమేలాయని, కూటమి వచ్చాక అటువంటి కక్ష రాజకీయాలు 80 శాతం తగ్గాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఇళ్లు లేని అర్హులైన అంగన్వాడి మహిళలకు త్వరలోనే ప్రత్యేక జీవో ద్వారా స్వగ్రామాల్లోనే ఇంటి స్థలాలు కేటాయిస్తామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం పార్టీ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో పర్యటించే సమయంలోనూ నేరుగా కలవవచ్చని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల వల్ల ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని, తాను ఎప్పటికీ ప్రజల ఇంట్లో బిడ్డలా, అన్నలా నిలబడతానని పులివర్తి నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, సూపర్వైజర్లు, నియోజకవర్గవ్యాప్తంగా వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు, కూటమినాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ రేసులో కొత్త ట్విస్ట్!... అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ...!

- నాయుడుపేట మున్సిపాలిటీలో మరో కొత్త పరిణామం....!
- చైర్మన్ రేసులో డాక్టర్ అనుదీప్ ఆదవరం పేరు....!
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లో గుర్తింపు.. అవకాశం దక్కుతుందా....?



ప్రజాభూమి ప్రతినిధి తడుకు చందు । నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థిగా నాయుడుపేట ట్రినిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆదవరం నాగురయ్య ద్వితీయ కుమారుడు డాక్టర్ అనుదీప్ ఆదవరం పేరు తెరపైకి రావడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

**ఎఎఎ సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు.**

డాక్టర్ అనుదీప్ ఆదవరం వైద్య సేవలతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సందర్భాల్లో వైద్య సహాయం అందించడం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పరిచయాలు ఏర్పరచుకున్నారని వారు చెబుతున్నారు. ఆదవరం ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా నాయుడుపేటలోని తొమ్మిది పాఠశాలలను దత్తత



తీసుకుని, వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. ఎన్ఎస్ఆర్ కాలనీ, జువ్వలపాలెం పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు పాఠశాలల మరమ్మతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు.

**టీడీపీతో కొనసాగుతున్న అనుబంధం...**

డాక్టర్ అనుదీప్ ఆదవరం సోదరుడు డాక్టర్ సందీప్ ఆదవరం 2014, 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారని, అయితే అవకాశం దక్కలేదని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ఓపీ ఫీజు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

**అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ...**

రానున్న నాయుడుపేట మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ అనుదీప్ ఆదవరానికి అవకాశం లభిస్తుందా? అన్న అంశంపై స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటే పోటీకి సిద్ధంగా ఉన్నారని ఆయన యువ అనుచరులు చెబుతున్నారు. డాక్టర్ అనుదీప్ ఆదవరానికి అవకాశం కల్పిస్తే ఆయనకు మద్దతుగా నిలుస్తామని తురక మహేంద్ర, పారిచర్ల సాయి తేజ, మావుండూరు అనిల్ తదితరులు, వారి బృందం ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అయితే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. దీంతో నాయుడుపేట మున్సిపల్ రాజకీయాల్లో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# స్థానిక సమరానికి.. జగనన్న సైన్యం సిద్ధం కావాలి!

- బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలి.. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..
- కార్యకర్తలకు అండగా ఉంటాం.. ఐక్యంగా ముందుకు సాగుదాం..
- పంచాయతీల వారీగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు..





ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి : స్థానిక సంస్థల ఎన్నికలకు జగనన్న సైన్యం సమాయత్తం కావాలని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటూ, ప్రతి పంచాయతీలో బలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీకి ఇప్పటి నుంచే సన్నద్ధమవుతూ.. నామినేషన్ల దాఖలుకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

**పంచాయతీల వారీగా సమావేశాలు**

చంద్రగిరి మండలంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యటన మూడవరోజు శనివారం బుచ్చినాయుడుపల్లి, రాయలపురం, పిచ్చినాయుడుపల్లి, శానంబట్ల, తొండవాడ, దోర్నకంబాల, గంగుడుపల్లి, చంద్రగిరి పంచాయతీల్లో విజయవంతంగా సాగింది. ఆయా పంచాయతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ప్రతి పంచాయతీలో పార్టీ పరిస్థితులు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల కార్యాచరణపై దృష్టి సారించాలని సూచించారు.

పార్టీలోని వర్గ విభేదాలను పక్కనపెట్టి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోహిత్‌రెడ్డి కోరారు. టీడీపీ నాయకుల నుంచి దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల రూపంలో ఇబ్బందులు ఎదురైతే ఐక్యంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా, బెదిరింపులకు భయపడకుండా ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**నామినేషన్లకు ముందస్తు ఏర్పాట్లు**

ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు అవసరమైన ధృవ పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మోహిత్ రెడ్డి సూచించారు. చివరి నిమిషంలో పత్రాల కోసం ఇబ్బందులు ఎదురుకాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.



నామినేషన్ల దాఖలుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే చట్టబద్ధంగా ఎదుర్కొంటూ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగాలని కోరారు. ప్రతి పంచాయతీలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. పర్యటనలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మల్లం చంద్రమౌళిరెడ్డిలతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# ధన్వంతరి జయంతి విశిష్టతను గుర్తించండి

**కోట చంద్రశేఖర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి శ్రీకాళహస్తి**



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పురాణ ఇతిహాసాల ప్రకారం ఆయుర్వేదం, ఆరోగ్యానికి దేవునిగా హైందవ జాతి చేత పూజలు అందుకుంటున్న ధన్వంతరి జయంతి విశిష్టతను గుర్తించమని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల సమయంలో మన తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు వైద్య దేవునిగా కొలిచే ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా తగిన ఉత్తర్వులు జారీ చేసి, ఘనంగా నిర్వహించేలా సియం చంద్రబాబు నాయుడు గారు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయీ బ్రాహ్మణులు తమ కుల దైవంగా పూజించే వైద్య నారాయణుడైన శ్రీ ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ఎన్డీయే కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని,నాయీ బ్రాహ్మణుల యొక్క చిరకాల వాంఛను నెరవేర్చడానికి తగిన చర్యలు చేపట్టగలిగిన వారు సియం చంద్రబాబు నాయుడు మాత్రమే అని, కావున దయచేసి ధన్వంతరి జయంతికి అధికారిక గుర్తింపు కల్పించాలని నాయీ బ్రాహ్మణ సమాజం విన్నవిస్తున్నదని తెలిపారు.

# కామి దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సాహం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

జాతీయ పోషణ మాసంలో భాగంగా "మన అంగన్వాడీ-- మన బాధ్యత" కార్యక్రమం కింద శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని కామి దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉత్సాహం నిర్వహించారు. లింగాబత్తిన గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్యాతిధిగా హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు జాకెట్లు, పసుపు కుంకుమ, స్వీట్లు, పండ్లు, దేవస్థానం శేషవస్త్రంతో ఘనంగా కోలా ఆనంద్ సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పోషణ, సంరక్షణ, చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధికి సంబంధించిన సమాజ ఆధారిత కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా అంగన్వాడీ కేంద్రాల' తమ లక్ష్యమన్నారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. పోషకాహారం ప్రాముఖ్యతపై చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాఘవనాయుడుకుప్పం హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, సీనియర్ నాయకులు జీవీ అమర్నాథ్, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, నాగలాపురం గోవర్ధన్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, పెద్దదాసరి శివారెడ్డి, దక్కిలి శివా, కైవూరి తులసి, కామి వెంకట్రాయులు, హరి తదితరులు పాల్గొన్నారు.

# తపస్య ట్రోఫీ ప్రధాన ఉత్సవంలో పాల్గొన్న 700 మంది విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తపస్యా ట్రోఫీ ప్రధానోత్సవంలో భాగంగా పాఠశాల పర్యవేక్షకులు అనుషా విక్రమ్మాలి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను దైనందిన జీవితంలో ఆట పాటలు, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు యంతగానో దోహద




పడుతాయని అన్నారు. తపస్యా ట్రోఫీ ని కైవసం చేసుకునే ప్రయత్నంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులందరిని అభినందించారు ఈతపస్యా క్రీడా యజ్ఞం సఫలమవడానికి కారకులైన వారికి, పాల్గొని ప్రత్యక్షం గానో పరోక్షంగా గానో సహకరించిన వారికి, ఉపాధ్యాయులకు, వ్యాయామఉపాధ్యాయులకు, వివిధ క్రీడా శిక్షకులకు, న్యాయ నిర్నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ విక్రమ్మాలి మాట్లాడుతూ నిరంతర సాధన, పట్టుదల ఉంటే ఎంతటి విజయాన్నైనా కైవసం చేసుకోవచ్చని విద్యార్థులు నిరూపించారన్నారు. విద్యార్థులలో ఉన్న తెలియని క్రీడాప్రతిభను వెలికి తీయడానికి మన తపస్యా క్రీడోత్సవం ప్రయత్నం ,ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భీష్మ,ద్రోణ, కర్ణ, అర్జున సమూహాలలో ని విద్యార్థులు క్రీడోత్సవంతో ఆడుతుంటే సాక్షాత్తు మహాభారత కురుక్షేత్ర పోరాటం నాకు గుర్తుకొచ్చినదని, భవిష్యత్తులో ఇలా మీరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ చిన్నారులను తపస్య యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# పాకాల పంచాయతీలో పొడి చెత్తను అందించి బహుమతులు గెలుచుకోండి.... పాకాల ఎంపీడీవో వాసుదేవరావు.!

**26వ తేదీన లక్కీ డ్రా ద్వారా ముగ్గురికి ఎంపిక చేసి వారికి బహుమతులు ప్రధానం..**



ప్రజాభూమిప్రతినిధి, పాకాల: (చంద్రగిరి)

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల పంచాయతీలో ఇంటింటికీ వచ్చిన స్వచ్ఛ రథముకు పొడి చెత్తను అందించి బహుమతులు గెలుచుకోవాలని పంచాయతీ ప్రత్యేక అధికారి వాసుదేవరావు శనివారం కోరారు.స్వచ్ఛ రథముకు అత్యధికముగా పొడి చెత్తను అందించి ప్రోత్సాహ బహుమతుల గెలుచుకోవాలని,ప్రోత్సాహ బహువతుల కోసం పాకాల గ్రామపంచాయతీ నందు అక్టోబర్ 18న,19వ తేదీల్లో కూపన్లు ఇస్తామని పేర్కొన్నారు.మూడు కిలోలు అంతకంటే ఎక్కువ పొడి చెత్తను స్వచ్ఛ రథముకు ఇచ్చిన వారికి నిత్యవసర వస్తువులతో పాటు ఒక బహుమతికి కూపన్ ఇవ్వబడుతుందని చెప్పారు.స్వచ్ఛ రథముకు గడువు కాలంలో అత్యధికముగా పొడి చెత్తను అందించిన వారిలో ఒక్కరికి ప్రత్యేక బహుమతి ఇవ్వబడునని చెప్పారు.బహుమతి కూపన్లను గ్రామపంచాయతీ కార్యాలయం నందు అక్టోబర్ 26 తేదీన లక్కీ డ్రా ద్వారా ముగ్గురుని ఎంపిక చేసి ఆకర్షణీయమైన బహుమతులు వారికి అందజేయబడునని చెప్పారు.ఈ అవకాశమును గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పాకాల పంచాయతీ కార్యదర్శి ఆభిద్ విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 11 అక్టోబరు 2026

# కల్యాణ వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం!

- భక్తిశ్రద్ధలతో వాహనాల శుద్ధి.. ఆలయ పరిసరాల సుందరీకరణ
- నేడు ఆగమోక్తంగా అంకురార్పణ.. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు
- రేపు ధ్వజావరోహణం, రాత్రికి పెద్ద శేషవాహనం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్: తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రోజుల పాటు వైభవంగా జరిగే ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వేదపాఠశాల విద్యార్థులు, ఆలయ సిబ్బంది స్వామివారి వాహనాలు, అలంకార మండపాన్ని భక్తిశ్రద్ధలతో శుద్ధి చేశారు. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు.ప్రధాన ఆలయం, యాగశాల, అలంకార మండపం, కల్యాణ మండపాలను అందంగా అలంకరించారు. గ్రామంలోని వీధుల్లో రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హారతి పాయింట్ల వద్ద బారికేడ్లు, చలువ పందిళ్లు సిద్ధం చేశారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మ వార్లు విహరించే వాహనాలను సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేసి సిద్ధంగా ఉంచారు. ఆలయ వ్యవస్థాపక కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి,



చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**వైఖానస ఆగమోక్తంగా ఉత్సవాలు**

తిరుమల తరహాలో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం నవరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేదపండితులు, అర్చకులు, వేదపాఠశాల విద్యార్థులతో పాటు కళాకారులు, భజన బృందాలు, మంగళ వాయిద్య కళాకారులు, అశ్వాలు, వృషభాలను వాహన సేవల కోసం సిద్ధం చేస్తున్నారు.

**నేడు నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం నుంచి పుట్టమన్ను తీసుకొచ్చి ప్రధాన ఆలయం వద్దనున్న యాగశాలలో నవధాన్యాలను మట్టి కుండల్లో నాటడంతో వైదిక క్రతువులు ప్రారంభమవుతాయి. ఉత్సవాలు విజయవంతంగా సాగాలని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

**రేపు ధ్వజావరోహణం, పెద్దశేష వాహనం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 4.34 నుంచి సాయంత్రం 6.13గంటల మధ్యన మీన లగ్నంలో ధ్వజావరోహణం నిర్వహిస్తారు. ఆ తరువాత రాత్రి 7గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పెద్దశేష వాహనంపై ఊరేగుతు భక్తులను కటాక్షిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించేందుకు భక్తులు అధికంగా వచ్చే అవకాశం వున్నందున తగిన ఏర్పాట్లను సిద్ధం చేశారు.

## రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడికి ఘన స్వాగతం లభించింది.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శివేశ్ కుమార్ రామ్ రేణిగుంట ఎయిర్ పోర్ట్ కు,చేరుకున్న సందర్భంగా, డప్పు కళాకారుల వాయిద్యాలతో స్వాగతం పలికిన బిజెపి ఎస్సీ నాయకులు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు పూలమాలలు వేసి దృశ్యాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ అశోక్ రావూరి, రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి సోంగా పురుషోత్తం, మండల ఉపాధ్యక్షుడు హరీష్, కరకంబాడి బిజెపి ఇన్చార్జ్ భాస్కర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమాదేవిని సన్మానించిన బీసీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



తిరుపతిలోని ఫంక్షన్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం తరఫున ఎమ్మెల్సీ రమాదేవి కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంభం లోకయ్య, జిల్లా అధ్యక్షురాలు పి. జ్యోతి, రాష్ట్ర నాయకురాలు డా. మస్తానమ్మ, జిల్లా ఐటీ విభాగ అధ్యక్షులు కోటి యాదవ్ , రెహమాన్, నాగేంద్ర, హరికృష్ణ ,మహేష్ తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు. పాల్గొన్నారు.ఈ సందర్బంగా నాయకులు ఎమ్మెల్సీ రమాదేవి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీనివాస మంగాపురంలో వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఊరేగింపు..!

### నాలుగో శనివారం సందర్భంగా మాడవీధుల్లో విహరించిన స్వామివారు..



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీనివాస మంగాపురంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఊరేగింపు మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. నెలలోని నాలుగో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయనాంచారులైన శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన కల్యాణ వేంకటేశ్వరస్వామిని సుగంధ భరిత రంగురంగుల పుష్పాలతో, పట్టు వస్త్రాలు, విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధుల్లో మంగళప్రదంగా ఊరేగించారు. మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయప్రదానం చేసిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దారిపొడవునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ 'గోవింద' నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

## తిరుపతి విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు ఘన స్వాగతం



ప్రజా ప్రతినిధి రేణిగుంట.

'మోదీ జాతర' కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌కు తిరుపతి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా తిరుపతిలో నిర్వహించనున్న 'మోదీ జాతర' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన తిరుపతికి విచ్చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మెళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.వి. అమర్‌నాథ్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నరేష్, నాయకులు మండల నాయకులు రాజా రాయల్, పుణ్యం డిల్లీ కుమార్ తదితరులు పాల్గొని పీవీఎన్ మాధవ్‌కు స్వాగతం పలికారు.

## బాధిత కుటుంబాలకు ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శ - పార్టీ అండగా ఉంటుందని భరోసా

ప్రజాభూమి,పులివెందుల



వేంపల్లి మండలం నాగూరు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నాగెల్ల రాంప్రసాద్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం పరామర్శించి ఓదార్చారు.అలాగే అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తువ్వపల్లి వెంకటనారాయణ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చక్రాయపేట మండలం కుప్పం గ్రామంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్త వెంకటరామిరెడ్డి కుమారుడు, సాఫ్ట్ వేర్ ఉద్యోగి భరత్ కుమార్ రెడ్డి వారం క్రితం బెంగళూరులో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆ కుటుంబ సభ్యులను ఎంపీ అవినాష్ రెడ్డి కలిసి ఓదార్చారు. అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:



ఈ నెల 12న కాకినాడ జేఎన్టీయూలో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రాంతీయ సదస్సు కు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్నందున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సీఐఐ ప్రాంతీయ సదస్సు నిర్వహణపై శనివారం సాయంత్రం కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. సోమవారం కాకినాడ జేఎన్టీయూలో జరగనున్న సీఐఐ ప్రాంతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నారన్నారు. ఈ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సదస్సు నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంలోనూ చివరి దశ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలీసు శాఖ సమన్వయంతో ప్రవేశ నియంత్రణలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రతినిధులు, సాధారణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సును వీక్షించేందుకు, ప్రదర్శన శాలను సందర్శించేందుకు వచ్చే సాధారణ ప్రజలను సాయంత్రం మూడు గంటల తర్వాత మాత్రమే అనుమతిస్తామని వెల్లడించారు. భోజన విరామం పూర్తయి, ముఖ్య అతిథులు వెళ్ళిన అనంతరం సామాన్య ప్రజలను సీటింగ్ ప్రాంతానికి, ప్రదర్శన శాలకు అనుమతించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల రాకకు సంబంధించి ప్రత్యేక ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. హెలిప్యాడ్ వద్దకు చేరుకునే వీఐపీల కోసం ప్రత్యేక రవాణా, వసతి సౌకర్యాలను సిద్ధం చేయాలని చెప్పారు. స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న అధికారులను, సిబ్బందిని ముఖ్య ప్రవేశ ద్వారాల వద్ద విధులు కేటాయించడం ద్వారా సభను ఎటువంటి తొందరపాటు లేకుండా విజయవంతంగా నిర్వహించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలను స్పష్టంగా కేటాయించి, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి చోట సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, రిఫ్రెష్ మెంట్, భోజనపు ఏర్పాట్లు వంటి విషయాల్లో సంబంధిత అధికారులు పూర్తి స్పష్టతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం. కిషోర్ కుమార్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో సీఐఐ ప్రాంతీయ సదస్సు

### ఈ నెల 12న కాకినాడ జేఎన్టీయూలో జరగ నున్న సీఐఐ ప్రాంతీయ సదస్సుకు పగడ్బందీ ఏర్పాట్లు..

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ:

జిల్లాలోని పారిశ్రామిక అవకాశాలు, లభ్యమయ్యే వనరులను ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా కాకినాడ నగరంలో ఈ నెల 12న కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ప్రాంతీయ సదస్సును ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం కాకినాడ జేఎన్టీయూ జరుగుతున్న సీఐఐ ప్రాంతీయ సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తల వాహనాల పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ, సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల ప్రదర్శన,ఏపీ పెవిలియన్ ఏర్పాటు ఇతర అంశాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. స్థానిక పారిశ్రామిక అవకాశాలు, లభ్యమయ్యే వనరులను ప్రపంచానికి చాటిచెప్పడమే



సీఐఐ ప్రాంతీయ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతులు మరియు ఇతర సౌకర్యాలను పారిశ్రామికవేత్తలకు స్పష్టంగా వివరించేందుకు ఈ వేదిక దోహద పడుతుందన్నారు. గతంలో విశాఖపట్నంలో విజయవంతంగా జరిగిన ఈ ప్రాంతీయ సదస్సును ఇప్పుడు కాకినాడలో నిర్వహిస్తున్నామని, ఆహ్వానితులైన ప్రతినిధులు ప్రారంభ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రదర్శనతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రదర్శన రంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత స్థానిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించవచ్చని సూచించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శనం చేసేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాన్ని అందుబాటులో ఉంచుతున్నామని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన ప్రభుత్వ విధానాలు, రతన్ టాటా ఆవిష్కరణల కేంద్రం ద్వారా లభించే సలహాలు, బ్యాంకుల రుణ సదుపాయాల వివరాలను ఇక్కడ తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న భూమి లభ్యత, వ్యవసాయ, ఉద్యానవన పంటల ఆధారిత ఆహార శుద్ధి రంగాలు, ఓడరేవులు, రైలు, రహదారి అనుసంధానత వంటి మౌలిక సదుపాయాల గురించి పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రాంతీయ సదస్సు ద్వారా సమగ్రంగా వివరిస్తామని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ప్రతి నియోజకవర్గంలో బహుళ అంతస్తుల పారిశ్రామిక భవనాల నిర్మాణం(ఫ్లాటెడ్ ఫ్యాక్టర్స్), పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కొత్త పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత పరిశ్రమల భాగస్వామ్య సదస్సు నిర్వహణలో భాగంగా కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించనున్న సీఐఐ ప్రాంతీయ సదస్సుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. వివిధ శాఖల పరస్పర సహకారం, సమన్వయంతో ఈ సదస్సును దిగ్విజయం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఇండస్ట్రీస్ జీఎం సీహెచ్. గణపతి, ఏపీఐఐసీ జెడ్ఎం ఈ. రమణారెడ్డి, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సరస్ ఆజీవిక మేళా 2026 ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలి

### - దేశం మొత్తం విజయవాడ వైపు చూసేలా సరస్ విజయవంతం చేయాలి

### - ఏర్పాట్లపై సెర్ప్ కార్యాలయంలో సమీక్ష - అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

జాతీయ సరస్ ఆజీవిక మేళా విజయవంతం చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో కృషి చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఈ నెల 13 నుంచి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న "జాతీయ సరస్ ఆజీవిక మేళా 2026" ఏర్పాట్లపై మంత్రి కొండపల్లి శనివారం విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, సెర్ప్ డైరెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఢిల్లీ ఎన్‌సీఆర్ బయట తొలిసారిగా విజయవాడలో ఈ జాతీయ మేళా జరగడం మన రాష్ట్రానికే ఎంతో గర్వకారణం అన్నారు. మేళా విజయవంతం అయ్యేందుకు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మొత్తం 576 స్టాళ్లను ఏర్పాటు చేస్తుండగా... దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1,500 మంది స్వయం సహాయక మహిళా సంఘాల మహిళా ప్రతినిధులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ మేళాలో చేనేత వస్త్రాలు, హస్తకళలు, సహజ ఆహార ఉత్పత్తులు, లైవ్ ఫుడ్ కోర్టులు, ఎఫ్‌పీఓ,



సీఎల్ఎఫ్, సరస్ శక్తి కలెక్షన్ స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయని మంత్రి పేర్కొన్నారు. లక్పతి దీదీ పెవిలియన్, బయ్యర్-సెల్లర్ పెవిలియన్, కన్వర్జెన్స్ పెవిలియన్, నాలెడ్జ్ సెంటర్ మరియు డెమాన్‌స్ట్రేషన్ ఏరియాలను మేళాలో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ జాతీయ మేళాకు ప్రతిరోజూ 50,000 నుంచి 1,00,000 మంది వరకు సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని.. భారత గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 15న ఈ మేళాను ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఇటు దసరా ఉత్సవాల రద్దీ దృష్టిలో ఉంచుకుని.. భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించడంతో పాటు 24 గంటలు వైద్య బృందాలు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ఫుడ్ స్టాల్స్‌లో ఆహార నాణ్యత తనిఖీలు నిరంతరం జరగాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, సురక్షిత తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే స్వయం సహాయక సంఘాల మహిళలకు రవాణా, వసతి, ఆతిథ్య ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు రానివ్వకూడదన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, మేళా పూర్తయ్యే వరకు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించే ఈ గొప్ప మేళాను విజయవంతం చేసి మన రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేందుకు అధికారులు అందరూ సమష్టిగా పని చేయాలని మంత్రి పిలుపు ఇచ్చారు.

# మౌన దీక్షతో కాంట్రాక్టు వైద్య ఆరోగ్య ఉద్యోగుల నిరసన




ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం. ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు వైద్య, ఆరోగ్య ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఐదవ రోజుకు చేరాయి. ఇందులో భాగంగా శనివారం ఉద్యో గులు మౌన దీక్ష చేపట్టి తమ న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరా రు. గత నెల రోజులుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఐదుసార్లు చర్చలకు పిలిచినా సమస్యలకు పరిష్కారం లభించలేదని ఉద్యోగు లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాం డ్లను ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ప్రజల కు తెలియజేస్తూ శాంతి యుతంగా నిరసన కొనసాగి స్తున్నామని తెలిపా రు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులరైజేషన్ జరిగే వరకు 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లిం చా లని వారు ప్రధానంగా డిమాండ్ చేశా రు. విధి నిర్వ హణలో ఉద్యోగి మరణిస్తే అతని కుటుం బానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించా లని కోరారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య, ఆరో గ్య సేవలు అందించామని, ఆ సమ యంలో పలువురు ఉద్యోగులు ప్రాణాలు కోల్పో యారని గుర్తు చేశారు. అయితే మృతుల కుటుం బాలకు తగిన ఆర్థిక భరోసా, న్యాయం అందలే దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ కు అందుతున్న వేతనాలు కుటుంబ పోషణ కు ఏమాత్రం సరిపోవడం లేదని ఉద్యోగులు పేర్కొ న్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమ స్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సంఘీభావం తెలిపింది. జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో పాటు హెల్త్, పారామె డికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు, నిరుద్యోగ యువత నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

## నైపుణ్య శిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం

పోలవరం జిల్లాలోని అర్హులైన విద్యార్థులు, నిరుద్యోగ యువత నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి, నైపుణ్య అధికారి పి. నిరుపమ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. పెరుమళ్ల రావు సంయుక్తంగా శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.జిల్లా ఉపాధి, నైపుణ్య అధికారి పి. నిరుపమ వివరాలు తెలియ చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యం (Naipunyam) పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అందుబాటులో ఉన్న ఈ పోర్టల్ ద్వారా పోలవరం జిలా కు సంబంధించిన అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాల వివరాలను నమోదు చేసుకుని, అర్హతలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలు, జాబ్ మేళా లు, ఉపాధి అవకాశాలు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని పొంద వచ్చని ఆమె పేర్కొన్నారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. పెరుమళ్ల రావు వివరాలు తెలియ చేస్తూ జిల్లాలోని ప్రభుత్వ ప్రవేటు కళాశాల విద్యార్థులు, దూర విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, చదువు పూర్తి చేసిన యువత, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా తగిన శిక్షణ, ఉపాధి అవకాశాలను చేరువ చేసేందుకు ఈ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. నమోదు లింక్: https://naipunyam.ap.gov.in పోర్టల్‌లో నమోదు చేసుకునే సమయంలో సందేహాలు, సాంకేతిక సమస్యలు ఎదురైతే లేదా సహాయం అవసరమైతే 9491585971, 6304634447, 6281618037 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.



# రంపచోడవరంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్, ఎస్పీ చక్రవర్తి

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం

ఆదివారం పోలవరం జిల్లాలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్, ఎస్పీ చక్రవర్తి.రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని గిరిజన ప్రాంతాలైన కాకవాడ, రాకోట తదితర గ్రామాల్లో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా అక్కడ నిర్వహించనున్న 'అడవి తల్లి బాట' బహిరంగ సభ, గ్రామస్థులతో 'రచ్చబండ' ముఖాముఖి కార్యక్రమం, వెదురు హస్తకళల ప్రదర్శన వంటి వాటి కోసం హెలిప్యాడ్, సభా వేదిక, బారికేడింగ్, తాగునీరు, పారిశుధ్యం మరియు గట్టి పోలీసు భద్రతా ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిశీలించారు.





# కరాటేలో బేస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## ❖రాష్ట్ర, జాతీయ స్థాయి ధ్రువపత్రాలు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల వేటమామిడి:

కరాటే క్రీడలో ప్రతిభ కనబరిచిన వేటమామిడి బేస్ స్కూల్ విద్యార్థులకు నేషనల్ కరాటే కౌన్సిల్ నుంచి ప్రశంసాపత్రాలు, పాల్గొన్న ధ్రువపత్రాలు అందాయి. రాష్ట్ర, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.కరాటే కోచ్‌లు ఈ. శివ, జి. సూరి బాబు విద్యార్థులకు శిక్షణ అందించి వారి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని యాజమాన్యం పేర్కొంది. రాష్ట్ర స్థాయి పతక విజేతలుగా దీక్షిత్ (4వ తరగతి), జై కిరణ్, స్టీఫెన్ పాల్, అభిషేక్ తేజ్, షణ్ముఖ్ (7వ తరగతి), లాస్య నిహారిక (4వ తరగతి), రాజా కార్తికేయ (6వ తరగతి), కౌశిక్ (3వ తరగతి), రితిక సాన్వి (5వ తరగతి), థాని సింహు ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మృదుహాసిని, డీన్ ధనా సందీప్, డైరెక్టర్ డేనియల్ సందీప్ విద్యార్థులను, కోచ్ లను అభినందించారు. కరాటే వంటి క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా సహకరిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

# అబ్దుల్ కలాం స్కూల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

## ❖సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల కోలాటాలు ❖బతుకమ్మ పాటలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం:

విఆర్ పురంలోని స్థానిక అబ్దుల్ కలాం స్కూల్ ఆవరణలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘ నంగా నిర్వహించారు. తెలం గాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల సహజ పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి సందడి చేశారు. చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి. సాదత్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధ నకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. 'బతుకమ్మ' అంటే 'బతికి రావమ్మ' లేదా 'జీవించు తల్లీ' అనే అర్థం వస్తుందని, గౌరీదేవిని ప్రకృతి స్వరూపంగా కొలుస్తూ ఈ పండుగను తొమ్మిది రోజులపాటు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని వివరించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి వివిధ రకాల సహజ పూలను తాంబూలంలో శంఖాకారంలో పేర్చి బతుకమ్మను అందంగా అలంకరించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ తదితర



రూపాల్లో కొనసాగుతూ చివరి రోజున సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిపై ప్రేమ, పూల ప్రాముఖ్యత, నీటి వనరులు, చెరువుల పరిరక్షణతో పాటు కుటుంబ, సామాజిక ఐక్యత



వంటి విలువలు పెంపొందుతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్ర మాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామల క్ష్మి, ఉపాధ్యాయులు లహరి, మీనా, అశ్విని, సుధారాణి, భవాని, కనకతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గంగవరంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్‌కు ఘన ఏర్పాట్లు

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఆహ్వానంఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:

పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో ఈనెల14,15,16తేదీల్లో నిర్వహించనున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్‌కు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డి హాజరుకావాలని నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు ఈ మేరకు నిర్వాహకులు చైర్మన్‌ను కలిసి టోర్నమెంట్ వివరాలను తెలియజేసి కార్యక్రమానికి విచ్చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి జట్లు పాల్గొనే అవకాశం ఉందని క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గంగవరం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుంజం సిద్దు చవలం ప్రసాద్ చిన్న తదితరులతో పాటు వాలీబాల్ టోర్నమెంట్ యువజన సభ్యులు పాల్గొన్నారు టోర్నమెంట్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు యువత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.



# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నరకం నుంచి మాకు విముక్తి కల్పించండి!



## ❖ఐదేళ్లుగా తవ్వేసి వదిలేసిన రహదారి ❖అంబులెన్సులు, ఆటోలు తిరగని దుస్థితి ❖వృద్ధులు, గర్భిణీలు, చిన్నారుల అవస్థలు ❖అత్యవసరంగా రోడ్డు నిర్మించాలని గిరిజనుల విజ్ఞప్తి

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం:

వి.ఆర్.పురం మండలంలోని పెద్దమట్టపల్లి, కుందులూరు పంచాయతీల మీదుగా మండల కేంద్రం వరరామచంద్రపురం, ఐటీడీఏ, సబ్ డివిజన్ కేంద్రం చింతూరుకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో స్థానిక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు మంజూరైందని చెప్పి సుమారు ఐదేళ్ల క్రితం ఉన్న రహదారిని తవ్వేసి వదిలివేయడంతో నేటికీ పనులు పూర్తికాక ప్రజలకు నరకయాతనగా మారింది. రహదారి నిర్మాణం కోసం స్థానిక ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు పలు దఫాలుగా ఆందోళనలు, పోరాటాలు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి దుస్థితి కారణంగా అంబులెన్సులు సైతం గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఆటోలు, ఇతర వాహనాలు తిరగడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులను ఆసుపత్రులకు తరలించాల్సిన సమయంలో కుటుంబ సభ్యులు తీవ్ర అవస్థలు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.** అత్యవసరంగా రోడ్డు నిర్మించాలిసంవత్సరాలుగా రోడ్డు కోసం ఎదురుచూస్తున్న తమ సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టిలోకి తీసుకుని, సంబంధిత అధికారులను ఆదేశించి రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని స్థానిక గిరిజన ప్రజలు కోరుతున్నా రు."మంచిగా ఉన్న రోడ్డును తవ్వేసి ఐదేళ్లు గడిచినా తిరిగి నిర్మించలేదు. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. కనీసం అంబులెన్సు, ఆటోలు తిరిగే పరిస్థితి కల్పించండి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా ప్రాంత ప్రజల కష్టాలను చూసి ఈ రహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, మాకు ఈ నరకం నుంచి విముక్తి కల్పించండి" అని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ అడవి బాట కార్యక్రమానికి జనసేన శ్రేణులు తరలి రావాలి

## గంగవరం మండల జనసేన అధ్యక్షుడు కుంజం సిద్దు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:

జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదివారం(అక్టోబర్11)రంపచోడవరం మండలం కాకవాడ రాకోట గ్రామాల్లో నిర్వహించనున్న బహిరంగ సభ రచ్చబండ కార్యక్రమాల్లో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుంజం సిద్దు తెలియచేస్తూ ఈ కార్యక్రమానికి గంగవరం మండలం నుండి ప్రతి జనసేన సైనికులు బాధ్యతగా ముందుకు రావాలి ప్రతి గ్రామం నుండి జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు సమన్వయంతో తరలివచ్చి విజయవంతం చేయాలని కుంజం సిద్దు పిలుపునిచ్చారు

# రంపచోడవరం జనసేన అసెంబ్లీ సమన్వయకర్తగా తాటికొండ రాజేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ సమన్వయకర్తగా తాటికొండ రాజేంద్ర నియమితులయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించి పార్లమెంట్ కో-ఆర్డినేషన్ కమిటీకి అందించేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీ కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రాజేంద్రకు ఈ బాధ్యతలు అప్పగించారు.

ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

రాజేంద్ర నియామకంపై అడ్డతీగల, రంపచోడవరం ప్రాంతాల జనసేన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## అమ్మవారి దర్శనం చేసుకోవడమే లక్ష్యంగా పటిష్టమైన బందోబస్తు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

అత్యంత వైభవంగా జరిగే దసరా శరన్నవరాత్రులు మరియు విజయవాడ ఉత్సవ్ 2.0, పున్నమి ఘాట్‌లో జరుగు జాతీయ సరస్ మేళా కార్యక్రమాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా తెలంగాణా, కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో నగరానికి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో అత్యాధునిక టెక్నాలజీని ఆధారంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా సుమారు 3130 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో నగర పోలీస్ కమీషనర్ టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యమిస్తూ వినూత్న ప్రణాళి కలతో బూమ్ బ్యారియర్లు, యాక్సెస్ కంట్రోలర్స్ ఏర్పాటు క్షేత్రస్థాయి పరిశీలన కోసం దాదాపు 30 డ్యాష్‌బోర్డులతో అధునాతన కంట్రోల్ రూమ్, క్యూలైన్లలో భక్తుల కదలికలు, పార్కింగ్ స్థలాలు, ఏపీఎస్ఆర్టీసీ మరియు రైల్వే ప్రయాణికుల రద్దీని ఏఐ (AI) కెమెరాలు, డ్రోన్లు, ఏఎన్‌పిఆర్ (ANPR) సిస్టమ్ మరియు డిజిటల్ ట్విన్స్ పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షిస్తారు. మొత్తం టెంపుల్ పరిసర ప్రాంతాలలో 40 పార్కింగ్ పాయింట్లను ఏర్పాట్లు చేయడం జరిగింది. గతంలో రెండు హోల్డింగ్ ఏరియాలు మాత్రమే ఉండేవి ఈ సారి అదనంగా మూడో హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హోల్డింగ్ ఏరియాలలో ఎల్.ఈ.డి.స్క్రీన్స్ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు, దర్శనానికి ఎంత సమయం పడుతుంది తెలుసుకునే విధంగా ఈసారి క్రౌడ్ అనలిటిక్స్‌కు ప్రాధాన్యమిస్తూ భక్తుల రద్దీని, సంఖ్యను గణించడానికి 70కి పైగా అనలైటికల్ కెమెరాలను అమర్చి నిరంతర సమగ్ర ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఓం టర్నింగ్ సమీపంలో ఎటువంటి వాహనాల పార్కింగ్ కు అనుమతి లేదు. కేవలం పాస్ ఉన్న వాహనాలు ఓం టర్నింగ్ వరకు వెళ్ళి అక్కడ డ్రాప్ చేసిన అనంతరం క్రిందకు వచ్చేయాలి. డ్రాప్ మరియు పికప్ పాస్ లు ఉన్న వాహనాలు మాత్రం ఓం టర్నింగ్ వరకు వెళ్ళి అక్కడ డ్రాప్ చేసిన అనంతరం క్రిందకు వచ్చేయాలి తరువాత రెండో సారి పైకి వెళ్ళి పిక్ అప్ చేసుకోవాలి. అంతేగాని ఓం టర్నింగ్ సమీపంలో ఎక్కడా పార్కింగ్ చేయరాదు.పోలీస్, దేవాదాయ, మున్సిపల్, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది అత్యంత సమన్వయంతో, జై భవాని స్ఫూర్తితో పనిచేసి ఉత్సవాలను దిగ్విజయం చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సామాన్య భక్తుల దర్శన మార్గం:** రైల్వే స్టేషన్‌లో రైలు దిగిన తర్వాత భక్తులు నడుచుకుంటూ లేదా ఆటోలో గద్దబొమ్మ సెంటర్ వరకు వస్తారు. అక్కడ నుండి అమ్మవారి దర్శనం నిమిత్తం ఫ్లైఓవర్ పక్కనున్న సర్వీస్ రోడ్డు ద్వారా నడుచుకుంటూ వచ్చి, వినాయక టెంపుల్ వద్ద ఉన్న క్యూ లైన్‌లో ప్రవేశిస్తారు. క్యూ లైన్ గుండా ఓం టర్నింగ్ మీదుగా ఆలయం లోపలికి వెళ్లి ఉచిత దర్శనం చేసుకుంటారు.

**అదేవిధంగా కుమ్మరిపాలెం వైపు నుండి వచ్చేవారు:** కుమ్మరిపాలెం టోల్‌గేట్, దుర్గాఘాట్ అండర్ పాస్ మీదుగా పైకి వచ్చి టోల్‌గేట్ ఓం టర్నింగ్ మీదుగా ఆలయం లోపలికి వెళ్లి ఉచిత దర్శనం చేసుకుంటారు.

**అమ్మవారి దర్శనం ముగిశాక** రావిచెట్టు, శారీ కౌంటర్ మీదుగా శివాలయం వైపు - శివాలయం మెట్ల ద్వారా కిందకు దిగి రాయబార మంటపం, అన్నదానం వైపు వెళ్తారు. అన్నప్రసాదం స్వీకరించిన తర్వాత ప్రసాదం కౌంటర్ వద్ద లడ్డూలు తీసుకుని, కనకదుర్గా నగర్- రథం సెంటర్ - వినాయక టెంపుల్ రోడ్డు మీదుగా బయటకు వెళ్తారు.

**వృద్ధులు మరియు వికలాంగుల మార్గం:** వృద్ధులు మరియు వికలాంగులు కుమ్మరిపాలెంలోని TTD ఖాళీ ప్రదేశం వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రత్యేక బస్సుల ద్వారా టెంపుల్ పైకి తీసుకు వెళతారు అక్కడ నుండి దర్సనం అనంతరం వారిని అదే వాహనాలలో TTD ఖాళీ ప్రదేశం వద్ద దించుతారు.

**బందోబస్త్ సిబ్బందికి దిశానిర్దేశం:** దసరా బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బంది మరియు అధికారులకు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దసరా బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్ధేశం చేయడం జరిగింది.

పోలీసులు ప్రశాంతంగా, చిరునవ్వుతో సేవా భావంతో ప్రవర్తించాలి. ఆగ్రహం, చిరాకులకు తావివ్వ కూడదని, అందరి వద్ద విధిగా విజిలింగ్ పద్ధతులు అందుబాటులో ఉండాలి. రికార్డెడ్ వాయిస్ ఉన్న మెగాఫోన్ల ద్వారా భక్తులకు మార్గదర్శనం చేయాలని, దేవస్థాన సిబ్బంది, పూజారులు, ఇతర శాఖల అధికారులతో ఎటువంటి ఘర్షణలకు తావివ్వకుండా సమన్వయంతో పనిచేయాలని, విధుల అనంతరం వీలైతే సాధారణ భక్తులతో పాటు క్యూ లైన్లలో వెళ్లి దర్శనం చేసుకోవాలని, ప్రజలతో మమేకమై వారి ఫీడ్‌బ్యాక్ తెలుసుకోవాలని సూచించారు. మూడు షిఫ్టుల వారీగా నిర్వహించే విధుల్లో ఖచ్చితమైన సమయపాలన పాటించాలని తెలిపారు.బందోబస్తులో ప్రధానపాత్ర వహించే సెకార్డ్ ఇన్ ఛార్జ్ లు అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి చురుగ్గా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా పర్యవేకించడం జరుగుతుంది. కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని తెలియజేసారు.

ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు డి.సి.పి.లు కృష్ణ కాంత్ పటేల్ ,షిరిన్ బేగం, తిరుమలేశ్వర రెడ్డి ,కె.జి.వి.సరిత , లక్ష్మి నారాయణ కృష్ణ ప్రసన్న రామకృష్ణ , ఆనందరెడ్డి ఏ.డి.సి.పి.లు, అడిషనల్ ఎస్.పి.లు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కిరణ్ అకాల మరణం తీవ్రంగా కలచివేసింది

– మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

అమెరికాలో అకాల మరణం చెందిన మాజీ కర్నూలు ఎమ్మెల్యే, సీనియర్ సీపీఎం నాయకులు ఎం.ఏ. అబ్దుల్ గఫూర్, సీపీఎం రాష్ట్ర నాయకురాలు పి. నిర్మల దంపతుల పెద్ద కుమారుడు కిరణ్ మృతిపట్ల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే కిరణ్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఉన్నత విద్యను అభ్యసించి, అమెరికాలో సీనియర్ డేటా సైంటిస్ట్‌గా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన యువకుడు ఇలా అకాల మరణం చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.కిరణ్ మరణం అబ్దుల్ గఫూర్, నిర్మల కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, పుత్రవియోగాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ఆ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ప్రార్థించారు.మరణించిన కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలియజేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ పర్యటనకు సర్వం సిద్ధం

### హెలిప్యాడ్, రచ్చబండ, బహిరంగ సభ ప్రాంగణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ ఎస్పీ కె చక్రవర్తి

### రంపచోడవరంలో 'అడవి తల్లి బాట 2.0' ప్రారంభోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి, రంపచోడవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదివారం, అక్టోబర్ 11న పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎస్పీ కె. చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్, ఓఎస్డీ జావళి తదితర అధికారులతో కలిసి రాకోట, కాకవాడ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిలకవీధి గ్రామ సమీపంలోని హెలిప్యాడ్, రాకోట గ్రామంలో గిరిజనులతో ముఖాముఖి నిర్వహించే ప్రాంతం, కాకవాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగ ణా న్ని సందర్శించి సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ఉప ముఖ్యమంత్రి పర్యట నలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగేందుకు, తిరుగు ప్రయాణానికి అవసరమైన భద్రతా చర్యలు, రాకపోకల నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజాప్రతినిధులు, అధికారుల రాకపోకలకు అనువైన ఏర్పాట్లను సమీక్షించారు. పర్యటన మార్గంలో రహదారులు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత సిబ్బంది, అవసరమైన పరికరాలతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.రాకోట గ్రామంలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమానికి అవసరమైన ఏర్పా ట్లు, వెదురు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, ఫొటో గ్యాలరీ, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. కాకవాడలో 'అడవి తల్లి బాట 2.0' ప్రారంభోత్సవ బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించాలని, సభా వేదిక, శిలాఫలక ఆవిష్కరణ ప్రాంతం, ప్రజలు కూర్చునే ప్రదేశాలు, రాకపోకల మార్గా లను క్రమబద్ధీకరించాల ని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కార్యక్ర మం నిర్ణీత సమయానికి సజావు గా జరిగేలా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థా యిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

### భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు: ఎస్పీ కె చక్రవర్తి**

ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి పోలీసు అధికారులకు సూచించారు. హెలిప్యాడ్, రాకోట గ్రామం, కాకవాడ బహిరంగ సభ ప్రాంగణం, పర్యటన మార్గాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, సభా ప్రాంగణంలో ప్రవేశ,నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, బందోబస్తు విధుల్లో స్పష్టమైన బాధ్యతల కేటాయింపుతో పర్యవేక్షణ చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు.కాగా,అక్టోబర్ 11న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంపచోడవరం మండలం చిలకవీధి సమీపంలోని హెలిప్యాడ్‌కు ఉదయం 10 గంటలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి రాకోట గ్రామానికి వెళ్లి అడవి తల్లి బాట రహదారి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించడంతో పాటు వెదురు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి గిరిజనులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం కాకవాడలో ఉదయం 11.30 గంటలకు జరిగే 'అడవి తల్లి బాట 2.0' ప్రారంభోత్సవ సభలో పాల్గొంటారు. సభ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు రంపచోడవరం హెలిప్యాడ్‌కు బయలుదేరి, 12.20 గంటలకు హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణం కానున్నారు. జిల్లా కలెక్టర్ వారి వెంట ఆంధ్రప్రదేశ్ జాన పద కలలు, సృజన్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, డి.ఎస్.పి అష్రాఫ్ అలీ, డైరెక్టర్ షణ్ముఖ కుమార్, పిడి డోమా రాంప్రసాద్, తాసిల్దార్లు సిహెచ్ బాలాజీ, తేజస్విని, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి.సరిత జీసీసీ డిఎం జయశ్రీ, ఈ ఈ ఐ. శ్రీనివాసరావు, అచ్యుతరావు, డి ఈ లు భవాని, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## గంగవరంలో బిజెపిలోకి భారీగా చేరికలు

### కుంజం సత్యనారాయణమ్మ అధ్యక్షతన పలు గ్రామాల్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:

పోలవరం జిల్లా గంగవరం మండలంలో బీజేపీలోకి భారీగా చేరికలు జరిగాయి బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుంజం సత్యనారాయణమ్మ అధ్యక్షతన మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బీజేపీ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం,ప్రజలకు చేరువగా పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ చేరికల కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులు కారం సీతారామన్న దొర,జిల్లా ఇన్‌ఛార్జి గాదె శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఇక్క బుల్లి కొండలు దొర,మాజీ ఎమ్మెల్యే కోసూరి కాశీ విశ్వనాథ రెడ్డి,మండల అధ్యక్షురాలు నీలాలమ్మ,జిల్లా కార్యదర్శి లోతా భారతి,పలువురు బీజేపీ నాయకులు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పాదయాత్ర

### 38వ డివిజన్‌లో పదో రోజు కొనసాగిన పాదయాత్ర..

### మంత్రికి మహిళల ఘన స్వాగతం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేపట్టిన పాదయాత్ర పదో రోజు 38వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి డివిజన్‌లో పర్యటిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.పాదయాత్రకు స్థానిక ప్రజల నుంచి స్పందన లభించింది. ముఖ్యంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర సందర్భంగా స్థానికులతో మంత్రి మమేకమై ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.38వ డివిజన్‌లో సాగిన ఈ పాదయాత్రలో మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టిసీమతో రూ.50 వేల కోట్ల సంపద సృష్టి

### చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం

### -పట్టిసీమకృష్ణా డెల్టా, రాయల సీమకు ప్రాణం పోసింది పట్టిసీమ

### 'పంపులు పీకేస్తా' అన్న జగన్ మోహన్ రెడ్డి రైతాంగానికి క్షమాపణ చెప్పినా క్షమించరు

### -జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి:

పట్టిసీమ ఎత్తిపోతల పథకం రాష్ట్ర రైతాంగానికి వరప్రదాయినిగా మారిందని, ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అపార అనుభవానికి సజీవ సాక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. సాగు నీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్లు తో కలసి అమరావతి సచివాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మంత్రి నిమ్మల మాట్లాడారు.

2015 నుంచి ఇప్పటి వరకు 500 టీఎంసీల గోదావరి వరద జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడం ద్వారా సుమారు రూ.50 వేల కోట్ల సంపద సృష్టించబడిందని వివరించారు.



**తక్కువ పెట్టుబడి – అత్యధిక సంపద**

రూ.1,600 కోట్ల వ్యయంతో చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నేడు రాష్ట్రంలో రూ.50,000 కోట్ల సంపద సృష్టి జరిగిందని, ఇది తక్కువ పెట్టుబడితో అద్భుత ఫలితాలు సాధించిన ఇంజనీరింగ్ అద్భుతమని కొనియాడారు. వర్షపు చుక్క కోసం ఎదురుచూస్తున్న ప్రస్తుత 'సూపర్ ఎల్ నినో' విపత్కర పరిస్థితుల్లో సైతం గోదావరి నుంచి 57 టీఎంసీల నీటిని తరలించి కృష్ణా డెల్టాలో సుమారు 7 లక్షల ఎకరాల ఆయకట్టును కాపాడటంతో పాటు 30 లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం జరిగిందని తెలిపారు.

**రాయలసీమకు జీవధారగా మారిన వైనం**

పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా అవసరాలు తీరడంతో, శ్రీశైలం రిజర్వాయర్ నుంచి డెల్టాకు ఒక్క చుక్క నీరు కూడా తీసుకోవాల్సిన అవసరం రాలేదని పేర్కొన్నారు. దీనివల్ల మిగిలిన కృష్ణా జలాలను పూర్తిగా రాయలసీమ ప్రాజెక్టులకు, తాగునీటి అవసరాలకు మళ్లించగలిగామని, పట్టిసీమ ప్రత్యక్షంగా కృష్ణా డెల్టాను, పరోక్షంగా రాయలసీమను కాపాడుతోందని స్పష్టం చేశారు.

**జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర ధ్వజం**

నాడు ప్రతిపక్షంలో ఉండగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పట్టిసీమను 'ఒట్టి సీమ' అని, 'నిధులు వృథా' అని అవహేళన చేస్తూ అధికారంలోకి వస్తే 'పంపులు పీకేస్తాం' అన్న వ్యాఖ్యలను గుర్తుచేశారు. నేడు ఆ పంపులే లక్షలాది మంది రైతుల గొంతు ఎండకుండా కాపాడుతున్నాయని, ఇందుకు జగన్ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పినా రైతులు క్షమించరని మండిపడ్డారు.

**రైతాంగానికి అండగా నిలిచే ప్రభుత్వమే కావాలి**

హింస, విద్వేషాలను ప్రోత్సహించే 'గొడ్డలి సంస్కృతి' ఈ రాష్ట్రానికి అవసరం లేదని, నాగలిని ఆయుధంగా మలచి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలే ప్రజలకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. పోలవరం పూర్తయ్యేలోగా గోదావరి వరద జలాలు వృథాగా సముద్రం పాలు కాకుండా ఒడిసిపట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు. ఈ సమావేశం లో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ డి.వెంకటేశ్వరరావు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎమ్.మురళీ ధరరావు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు ఎమ్.భోగేశ్వరరావు, తుమ్మల జగదీష్, కొమ్మారెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 11 అక్టోబరు 2026

# పరిశుభ్రత.. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

## సైకిల్‌పై క్షేత్రస్థాయి ఆకస్మిక పర్యటన చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు





ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం తెల్లవారుజామున ఆకస్మికంగా క్షేత్రస్థాయి పర్యటన చేశారు. తన నివాసం నుంచి సైకిల్‌పై మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన.. పారిశుధ్య కార్మికుల విధుల నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.అనంతరం సైకిల్‌పై టిడ్కో గృహాల కాలనీకి చేరుకున్న మంత్రి.. అక్కడ పారిశుధ్య పరిస్థితులు, మంచినీటి సరఫరా, చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకోవడంతోపాటు తీసుకోవలసిన చర్యలు పై ఆదేశాలు ఇచ్చారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పాలకొల్లు ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించేందుకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పట్టణాన్ని వేధిస్తున్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టామన్నారు. 12వ వార్డు సూర్య తేజ నగర్‌లోని డంపింగ్ యార్డులో కొండల్లా పేరుకుపోయిన 76 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించినట్లు వెల్లడించారు. ఎడ్లబజారు ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు రెండు మూడు నెలల్లో పూర్తవుతాయని చెప్పారు.భవిష్యత్తులో పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్మికులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు.

# బెజవాడకు దళపతి విజయ్

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

తమిళనాడు సీఎం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడలో అత్యంత వైభవంగా జరిగే ప్రసిద్ధ ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా విజయ్‌ను విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రత్యేక బృందం నేరుగా ఆహ్వానించింది. ఎంపీ బృందం ఆహ్వానానికి విజయ్ కూడా సానుకూలంగా స్పందించినట్లు, దసరా వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో విజయ్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై, ఇక్కడి సామాజిక పరిస్థితులపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నట్లు ఆయన వ్యూహకర్తలు చెబుతున్నారు. తన పార్టీ భావజాలాన్ని, తమిళనాడు ప్రభుత్వ విజయాలను కేవలం సొంత రాష్ట్రానికే పరిమితం చేయకుండా తెలుగు ప్రజలకు కూడా చేరేలా ప్రత్యేకంగా తెలుగులో ప్రకటనలు ఇప్పించడం, టీవీ ఛానెళ్లలో ప్రసారం చేయించడం చేస్తున్నారు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, రాజకీయంగా కూడా తన ప్రభావాన్ని ఇతర రాష్ట్రాలకు, ముఖ్యంగా పొరుగునే ఉన్న ఏపీకి విస్తరించాలనే ఆలోచనలో విజయ్ ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు అంటున్నాయి.తమిళనాడు దాటి తన పార్టీని దక్షిణాది ఇతర రాష్ట్రాల్లోకి తీసుకువెళ్లేందుకు అడుగులు వేస్తున్న విజయ్‌కు, ఏపీ తొలి పర్యటన ద్వారా ప్రజా స్పందనను పరిశీలించే అవకాశం ఉంది. విజయవాడ దసరా ఉత్సవాల వేదికగా ఆయన పర్యటిస్తే, ఇక్కడి రాజకీయ, సామాజిక సమీకరణాలపై ఆయనకు ఒక స్పష్టమైన అవగాహన వచ్చే అవకాశం ఉంది. ఇక్కడి స్పందనను బట్టి భవిష్యత్తులో ఏపీ రాజకీయాల్లో టీవీకే ఏ రకమైన పాత్ర పోషించాలనే దానిపై ఆయన ఒక స్పష్టమైన నిర్ణయానికి రావచ్చని భావిస్తున్నారు.తమిళనాట విజయ్ వేస్తున్న ప్రతి అడుగు జాతీయ స్థాయిలోనూ ఆసక్తి రేపుతున్న తరుణంలో, ఆయన ఏపీ టూర్ ఖరారైతే అది తెలుగు రాజకీయాల్లోనూ సరికొత్త చర్చకు తెరలేపడం ఖాయం.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు పిడిఎస్‌యు, పివైఎల్ మద్దతు



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు సిబ్బంది చేస్తున్న సమ్మెకు పి వై ఎల్, పి డి ఎస్ యు మద్దతు ప్రకటించారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద కాంట్రాక్టు సిబ్బంది చేపట్టిన సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా కన్వీనర్ తగరం బాబురావు, డివిజన్ అధ్యక్షులు కెచ్చేల పోతిరెడ్డి, అడ్వకేట్ బి.శ్యాంబాబు శిబిరాన్ని సందర్శించి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దాదాపుగా 15 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాలను శాంతియుతంగా అడుగుతున్నప్పటికీ వారి సమస్యను పరిష్కరించకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి అన్నారు. కాంట్రాక్టు సిబ్బంది డిమాండ్స్ న్యాయమైన కోరికలుగా భావించి, వారు చేసే ఈ సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తక్షణమే 100% గ్రాస్ వేతనం ఇవ్వాలని, అదేవిధంగా రెగ్యులర్ చేయాలని అన్నారు. హెచ్ఆర్ఏ, డిఏ, ఉద్యోగ భద్రత , హెల్త్ కార్డు, ఈఎస్ఐ సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం చేస్తూ మరణించిన కుటుంబానికి 50 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగము ఇవ్వాలని, అన్నారు. ఉద్యోగం చేస్తూ అనారోగ్య బారిన పడితే సిక్ లీవ్ లను ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నాయకులతో చర్చలు జరిపి తక్షణమే కాంట్రాక్ట్ సిబ్బంది సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోపి వై ఎల్ డివిజన్ కార్యదర్శి గురుగుంట్ల ప్రసాద్ రెడ్డి, నడపాల ముక్కారెడ్డి, కరకాల నడిపి రాజు, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ పాల్గొన్నారు.

# బిస్ స్కూల్ బస్సు ప్రమాదంపై బాధితులు ఆగ్రహం

**రోడ్డుపై బైఠాయించిన బాధితుడి బంధువులు**





ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు పాఠశాల ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.అక్టోబర్ 1వ తేదీన బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు చెందిన బస్సు ఢీకొన్న ప్రమాదంలో ముసునూరుకి చెందిన చిమట సతీష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద సమయంలో బస్సు డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని, అతనికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేదని బాధితుడి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని వ్యక్తికి బస్సు ఎలా ఇచ్చారని, విద్యార్థుల మరియు ప్రజల ప్రాణాలతో స్కూల్ యాజమాన్యం ఎలా చెలగాట మాడుతుందని వారు మండిపడ్డారు.గాయపడిన యువకుడి చికిత్స నిమిత్తం యాజమాన్యం లక్ష రూపాయలు ఇచ్చి సరిపెట్టుకోవాలని చూడగా, బాధితుడి తల్లిదండ్రులు దాన్ని తిరస్కరించారు. చికిత్స పూర్తయ్యేంతవరకు పూర్తి ఖర్చులను యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. అయితే, యాజమాన్యం నుంచి ఎలాంటి సరైన స్పందన రాకపోవడంతో బాధితుడి బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. మాట్లాడేందుకు వచ్చిన యాజమాన్య ప్రతినిధులు బాధ్యతారహితంగా మాట్లాడుతూ, బాధితుడి ప్రాణాలకు ఏమైనా తమకు సంబంధం లేదన్నట్లు దురుసుగా వ్యవహరించారని బంధువులు ఆరోపించారు. యాజమాన్య తీరుతో తీవ్ర ఆగ్రహానికి గురైన బంధువులు, స్థానికులు పాఠశాల ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులను అడ్డుకుని, నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు పోరాటం ఆపబోమని బాధితుడి బంధువులు హెచ్చరించారు. బాధిత కుటుంబ సభ్యులతో తిరిగి చర్చలు జరిపి సానుకూలంగా వ్యవహరించడంతో బాధిత కుటుంబ సభ్యులు శాంతించారు. టీడీపీ ముసునూరు మండల అధ్యక్షుడు గద్దె రఘుబాబు, నాయకులు శ్రీకాంత్, తులిమెల్లి రంగారావు, తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం

- మంత్రి నిమ్మల
- రూ.1.25 కోట్ల ECIL సిఎస్ఆర్ నిధులతో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పేద, మధ్యతరగతి వర్గాలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే వంద పడకల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని రాష్ట్ర జలవనూర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని ఇమిడి సత్యనారాయణ వంద పడకల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం హైదరాబాదు ఈసీఐ ల్సంస్థ సి ఎస్ ఆర్ నిధులు రూ.1.25 కోట్ల విలువైన ఆధునిక వైద్య పరికరాలను అందజేసిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైద్య పరికరాలను మాజీ ఎమ్మెల్సీ అంగర, జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, ఈసీఐఎల్ సంస్థ డిఫెన్స్ జనరల్ మేనేజర్ శార్వరీ దేవి , సిఎస్ఆర్ ఆఫీస్ ఇంచార్జ్ డాక్టర్ పి వేణుబాబు, డిప్యూటీ మేనేజర్ జే సునీల్ కుమార్, మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, ఆర్డీవో దాసిరాజు తదితరులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు కు అత్యవసర మంత్రివర్గ సమావేశ కబురు అందడంతో ఆయన బయల్దేరి అమరావతి వెళ్లారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అవడంతో రాలేకపోయారు. దీంతో ప్రారంభోత్సవ సభలో అమరావతి నుంచి సెల్ఫోన్లో సభను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా కోటి 25 లక్షలతో వైద్య పరికరాలు అందజేసిన ఈసీఐఎల్ సంస్థకు, కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 50 పడకల ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి ఆసుపత్రి భవనానికిరూ 12 . 60 కోట్లు మంజూరు చెయ్యగా శంకుస్థాపన చేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారిందన్నారు. ఆసుపత్రి భవన్ నిర్మాణం 18 నెలలో పూర్తి కావలసి ఉన్న గత ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తి కాలేదు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్పత్రి భవనాన్ని పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తి చేసే పనులతో పాటు ఆసుపత్రి ప్రాంగణం సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్ననన్నారు. ఈ రెండేళ్లలో కోటి రూపాయల డయాలసిస్ తో పాటు మొత్తంగా రూ 24.30 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. గత టిడిపిలోనూ, నేడు కూటమి ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి జరిగిందని గత వైసిపి ఐదేళ్లలో రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో పాలకొల్లు ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి రామానాయుడు ను ప్రశంసించారు. ఈసీఐఎల్ సంస్థ డిఫెన్స్ జనరల్ మేనేజర్ శార్వారి దేవి మాట్లాడుతూ పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవ నిమిత్తం అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను అందజేయడం మా సంస్థ చేసిన కార్యక్రమం సద్వినియోగం అయిందని, అందుకు వేణుగోపాల్ ఎంతో కృషి చేశారని తెలిపారు. సభలో ఈసీఐఎల్ ప్రతినిధులను, జెసి కల్పశ్రీ లను మంత్రి రామానాయుడు తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, రియా, వల్లభ శ్రీనివాస్, కర్నేనగౌరు నాయుడు, పొట్నూరి శ్రీనివాస్, కొల్లి కొండ ప్రసాద్, మామిడి శెట్టి పెద్దిరాజు, పెనుమత్స రాంబద్ర రాజు, చినిమిల్లి గణపతి, సురేష్ , ధనానీ సూర్య ప్రకాష్, పీతల శ్రీనివాస్, కొలుకులూరి, జయప్రకాష్ నారాయణ , జిల్లా వైద్యాధికారి పి సూర్యనారాయణ, ఆసుపత్రి సూపర్డెంట్ వై మాధురి, డాక్టర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నిర్వాహక దళ్ సభ్యునిగా విత్తం నాని



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నియమించిన 32 మంది నిర్వా హక దళ్ సభ్యుల్లో తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన విత్తం వీర వెంకట సత్య నారాయణ (నాని)కు చోటు లభించింది. ఎన్నికల సమన్వయం కోసం పార్టీ అధిష్టానం చేపట్టిన ఈ నియామకాల్లో నానికి అవకాశం దక్కడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే చింతమనేని



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.శనివారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీఏ అధికారులతో నిర్వహించిన సమీక్షలో స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంక్ లింకేజ్ రుణాల పురోగతిని సమీక్షించారు.అర్హులైన మహిళలకు రుణాలు అందించి స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దెందులూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మహిళా రైతుల కోసం కస్టమైజ్డ్ హైరింగ్ సెంటర్ల (సీహెచ్‌సీ) ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాల ద్వారా వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను రాయితీపై అద్దెకు పొందవచ్చని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం,ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు.. పార్టీ పరంగా అమలు చేస్తాం -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు పార్టీ పరంగా కట్టుబడి ఉన్నామని ఏలూరు ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి తెలిపారు.ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ బీసీ నాయకుల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ.. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలును వైసీపీ అడ్డుకుందని ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల రాజకీయ అభివృద్ధికి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 34 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు,బీసీ నాయకులు బొరోతు బాలాజీ,బాడిశెట్టి శ్రీనివాసరావు,జంపా సూర్యనారాయణ,పైడి వెంకట్రావు పాల్గొన్నారు.

## ఈదులగూడెంలో బైకులకు నిప్పు అర్ధరాత్రి దుండగుల బీభత్స



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బీభత్సం సృష్టించారు. మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ సుబ్బయ్య ఇంటి ఆవరణలోని షెడ్‌లో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో పాటు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇంటి ఆవరణలోకి చొరబడి విధ్వంసం బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు సుబ్బయ్య ఇంటి ఆవరణలోకి ప్రవేశించారు. అక్కడి షెడ్‌లో ఉన్న రెండు బైకులపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో పాటు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం వాటిల్లడంతో బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు ఈ ఘటన గురించి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధితుడు సుబ్బయ్య నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఇంటి ఆవరణలోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేసిన ఘటనపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఫిర్యాదు చేసినా చర్యలు లేవని బాధితుడి ఆవేదన ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తన ఇంటి ఆవరణలోకి చొరబడి విధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజకీయ కక్షలపై బాధితుడి అనుమానాలు ఇటీవల హైకోర్టులో అధికార పార్టీకి చెందిన క్వారీ, బయో ప్లాంట్‌కు సంబంధించి సుబ్బయ్య కేసులు వేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వెనుక తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులు ఉండవచ్చని కూడా ఆయన అనుమానిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదు. ఘటనకు గల అసలు కారణాలు, నిందితుల వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.



# ప్రజాస్పందన పసిగట్టే నేత అవసరం..!

### - భవన యజమానుల సంఘం అధ్యక్షులు శిల్పి రాజాచారి

ప్రజాభూమి, రాజంపేట

ప్రజాస్పందన పసిగట్టే నేత రాజంపేట పురపాలక సంఘానికి అవసరమని భవన యజమానుల సంఘం అధ్యక్షులు శిల్పి రాజా చారి తెలిపారు. గతంలో పురపాలక సంఘ ప్రజల కోసం పోరాడిన వ్యక్తులను గుర్తించాలని, అలాంటి వ్యక్తులకు పట్టం కడితే పట్టణము అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. భవన యజమానుల సంఘం ఆధ్వర్యంలో గతంలో పెంచిన పన్నుల మొదలు అనేక సమస్యలపై పోరాటాలు చేశామని, కనుక ఈ మారు పురపాలక సంఘ చైర్మన్ పదవికి తాను పోటీ చేయాలనుకుంటున్నట్లు శిల్పి రాజాచారి తెలిపారు. గతంలో పట్టణ ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు పన్నులు తగ్గించేందుకు భవన యజమాను సంఘం చేసిన పోరాటాలను గుర్తించాలన్నారు. కనుక ఈ మారు జరగనున్న పురపాలక సంఘం ఎన్నికల్లో తమకు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి గెలిపిస్తే పట్టణంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇందుకోసం ఎంత స్థాయి పోరాటాలకైనా తమ సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతము జరగనున్న పురపాలక సంఘం ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసే నేతలను వారి సమస్యలపై స్పందించే వారిని గుర్తించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజంపేట పట్టణం దీర్ఘకాలిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదని, కనీసం పారిశుద్ధ్యం కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా



మారిందని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలు పట్టించుకునే వారే లేరన్నారు. పట్టణ బ్యూటిఫికేషన్ ఏనాడో మర్చిపోయారని, కనీసం మరుగుదొడ్ల వసతి కూడా సక్రమంగా లేదని వాపోయారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాజంపేట పట్టణము సమస్యల సుడిగుండంలో చిప్పుకొని పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. కొద్దిపాటి వర్షాలకే డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరుకుంటున్నాయన్నారు. రాజంపేట పురపాలక సంఘానికి విశేష చరిత్ర ఉందని వారి చరిత్రను కాపాడే నేతలకు ఈ మారు జరగనున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలను కోరారు. తాన్ ప్రజా సమస్య పరిష్కారం కోసమే జరుగునున్న పురపాలక సంఘం ఎన్నికల్లో చైర్మన్ పదవికి పోటీ చేయాలనుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# వేంపల్లెలో అమ్మవారిశాలలో నేటి నుండి దసరా ఉత్సవాలు

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లె పట్టణంలో 122 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థా నంలో నేటి తేది ఆదివారం నుండి 2026 దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ మరియు పాలక వర్గం సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి అనగా 11వ తేది నుంచి 21వ తేది వరకు 10 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రతిరోజూ ఆలయంలో ఉదయం శ్రీ వాసవి మాత మూలవిరాట్ అమ్మవారికి తోమాల అలంకరణ,ఉత్సవమూర్తి అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి,తదితర విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం వాసవి మాత ఉత్సవమూర్తిని వివిధ అవతారల్లో అలంకరించి సాయంత్రం 7 గంటల నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. 11వతేది సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి,రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి,12వతేది శ్రీ గజలక్ష్మి దేవి,13వ తేది సాయంత్రం అంభాభవాని దేవి,రాత్రి శ్రీ అన్నపూర్ణ దేవి,14వతేది శ్రీ జయలక్ష్మి దేవి,15వతేది సాయంత్రం శ్రీ వనవిహారిణి దేవి,రాత్రి శ్రీ మోహినీ దేవి,16వతేది ఉదయం బిందె సేవ,రాత్రి శ్రీ సరస్వతి దేవి,17వతేది సాయంత్రం మీనాక్షి దేవి,రాత్రి శ్రీ పార్వతీ దేవి,18వతేది దుర్గాష్టమికి రాత్రి శ్రీ మహిషాసురమర్దిని దేవి,19వతేది ఉదయం చండీహోమం, పూర్ణాహుతి,రాత్రి భువనేశ్వరి దేవి, 20వతేది సాయంత్రం శమీవృక్ష దర్శనం,రాత్రి 9 గంటలకు అత్యంత వైభవోపేతంగా శ్రీ



విజయలక్ష్మి దేవి గ్రామోత్సవం,21వతేది ఉదయం వసంతోత్సవం, రాత్రి పాన్పుసేవ అలంకారాలతో భక్తులకు వాసవి మాత దర్శనమివ్వనున్నారు. భక్తులకు దర్శనార్థం క్యూ లైన్లు,తీర్థ ప్రసాదాలకు ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాల్లో 10రోజులు అర్చకులు శాకల్య నరసయ్య నేతృత్వంలో జపహోమాలు నిర్వహించనున్నారు.ప్రతి రోజు శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు,తదితర వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలకు భారీ స్వాగత ముఖద్వారాలు,పందిర్లు,ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ, పట్టణంలోని ప్రధాన రహదారుల్లో నవదుర్గా కటౌట్లతో పాటు తగిన ఏర్పాట్లు చేసి ముస్తాబు చేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు మండల స్థాయి,జిల్లా స్థాయి అధికారులను, ఎంపీని,ఎమ్మెల్సీని,పలువురు ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

### -ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఓట్ల చోరీ జరిగిందనే ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం, పార్టీ కార్యాలయాల్లోకి ప్రవేశించి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ శనివారం పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల హాస్టల్ లో జరిగిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింహమూర్తి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో తమ నిరసనను తెలియజేయడం, ఎన్నికల వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతి పౌరుడి హక్కని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరైన చర్య కాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలను పోలీసుల బలంతో అణచివేయాలని చూడటం భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అక్రమ అరెస్టులను నిలిపివేయాలని, అరెస్టు చేసిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి, యువజన సంఘాలు ఐక్యంగా పోరాడుతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గాలి బద్రీనాథ్, కృష్ణ, రయాన్, కౌశిక్, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా కాలువలో నీరు.. చెరువులకు మాత్రం కరువు!

### లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏడు చెరువులను నింపండి.. మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా కలసపాడు తెలుగుగంగ ఎడమ కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తెల్లపాడు గ్రామ పరిధిలోని తడుకు చెరువు, తిక్కమ చెరువుతో పాటు మరో ఐదు చెరువులను నీటితో నింపి రైతులను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, తెల్లపాడు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి డిమాండ్ చేశారు. కాలువలో సుమారు మూడు నెలలుగా నీరు ప్రవహిస్తున్నా చెరువులకు నీరందించేందుకు అధికారులు, అధికార పార్టీ నాయకులు చొరవ చూపడం లేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక కృషితో, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ చొరవతో సుమారు రూ.18 కోట్లతో 70 రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి చెరువులకు నీరందించారని, దీంతో మూడేళ్లపాటు రైతులకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, సజ్జ తదితర ఆరుతడి పంటలు సాగుచేసే రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కలసపాడు, కాశినాయన మండలాల్లో తాగునీరు, సాగునీరు, వ్యవసాయ బోర్లకు నీటి లభ్యత, భూగర్భ జలాల పెరుగుదలకు చెరువులే ఆధారమని అన్నారు. ఇప్పటివరకు ప్రస్తుత ప్రభుత్వం కనీసం రూ.18 లక్షలైనా కేటాయించిందా అని ప్రశ్నించారు. అధికారులు స్పందించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లను ప్రారంభించి చెరువులను నింపాలని, రైతుల ఇబ్బందులు తొలగించాలని కడప రమణారెడ్డి కోరారు.

# పులివెందులలో వైకాపా ఇంటింటి ప్రచారం

### మైత్రి లేఔట్ లో,అహోబిలాపురంలో వైయస్ మనోహర్ రెడ్డి పర్యటన

ప్రజాభూమి, పులివెందుల



స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ పులివెందుల మున్సిపల్ ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి శనివారం మైత్రి లేఔట్, అహోబిలాపు రంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ పర్యటనలో మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, దేరంగుల చంద్రమౌళి, కొమ్మది నరసింహారెడ్డి, శ్రీరాములు, మోటా రాజశేఖర్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నా రు.అహోబిలాపురంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు, గండి, ఈశ్వరయ్య, హరి, చిన్న కులాయప్ప, అంకాలరెడ్డి తదితరులు వారికి ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు మైత్రి లేఔట్ లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని, పెండింగ్ పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయా యన్నారు. పులివెందుల మళ్లీ అభివృద్ధి చెందాలంటే వైకాపా బలపరిచిన చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కొంగనపల్లె రవి, పసుపులేటి రవిశంకర్, రాజేష్, యువసేన రాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విదేశీయుల వివరాలు 24 గంటల్లోగా నమోదు చేయాలి

### హోటళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచన

ప్రజాభూమి, కడప క్రైం




విదేశీ పౌరులకు వసతి కల్పించే హోటళ్లు, లాడ్జీలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర నిర్వాహకులు వారి రాక, బస వివరాలను ఫారం లో ఆన్‌లైన్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం--2025 ప్రకారం నిర్దేశిత నిబంధనలు పాటించాలన్నారు. విదేశీ పౌరులు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డుదారులు వసతి ప్రాంగణానికి చేరుకున్న తర్వాత, 24 గంటల్లోగా కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. నమోదు చేసిన వివరాలకు సంబంధించిన రికార్డులను కనీసం ఏడాది పాటు భద్రపరచాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులు, వాణిజ్య వసతి సంస్థలకు కనీసం రూ.50 వేల జరిమానా, విద్యా, వైద్య సంస్థలకు కనీసం రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఉల్లంఘనలను బట్టి క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవచ్చన్నారు. విదేశీ పౌరులు అర్హత లేకుండా భారతీయ గుర్తింపు పత్రాలు పొందడం, ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో పాల్గొనడం, వ్యవసాయ భూములు కొనుగోలు చేయడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని ఎస్పీ పేర్కొన్నారు. సంబంధిత సంస్థల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# యల్లనూరు- తాడిపత్రి వైపు వెళ్లే రైల్వే గేట్ మూసివేత..

ప్రజా భూమి యల్లనూరు

యల్లనూరు నుంచి తాడిపత్రి కి వెళ్ళు రైల్వే గేట్ నెంబర్ 159 తాడిపత్రి సమీపాన ఉన్న రైల్వే గేట్ ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు మూసివేయనున్నారు ఈ సమయంలో రైల్వే గేట్ మీదుగా రాకపోకలకు అనుమతించబడవు

ప్రత్యామ్నాయ మార్గాలు: యల్లనూరు వైపు నుంచి తాడిపత్రికి వచ్చే వాహనదారులు పుట్లూరు రోడ్డులోని ఆర్డిటి కాలనీ సమీపంలోని పుట్లూరు రైల్వే గేటు మీదుగా తాడిపత్రి పట్టణంలోకి చేరుకోవచ్చు లేదా చల్లవారిపల్లి బైపాస్ రోడ్డు మార్గం మీదుగా కడప రోడ్డుకు చేరుకోవచ్చు తాడిపత్రి నుంచి యల్లనూరు కు వైపు వెళ్లే వాహనదారులు పుట్లూరు రైల్వే గేటు మీదుగా ఆర్డిటి కాలనీ వైపు నుంచి గరుగు చింతల పల్లి, తిరుమలా పురం క్రాస్ మీదుగా యల్లనూరు కు చేరుకోవచ్చు కావున మండల ప్రజలు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకుని సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవడానికి వీలుగా ఉంటుంది మరియు సులువుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని వచ్చిన సమాచారం మేరకు తెలియ జేయడమైనది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సై - పులివెందులలో పోటీకి సిద్ధం

### అభివృద్ధి పనులు సాగడం లేదు, షర్మిల ఆదేశాలతో ముందుకు - ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు గంటపాటు జరిగిన ఈ భేటీలో పులివెందుల నియోజకవర్గ ప్రస్తుత పరిస్థితులు, గత రెండేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల గురించి వివరంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపో యిందని, ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్నీ షర్మిలారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన షర్మిలారెడ్డి పులివెందుల మున్సిపాలిటీతో సహా అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా పోటీ చేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సూచించారన్నారు. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారని తెలిపారు. ఆమె ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ధ్రువకుమార్ రెడ్డి తెలిపారు.

# షర్మిల హౌస్ అరెస్ట్ అప్రజాస్వామికం

### ఓట్ల చోరీపై ప్రశ్నిస్తే అరెస్టులా?

### - ప్రజాస్వామ్యమే శాశ్వతమన్న ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల






ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాజ్ భవన్ కు శాంతియుత నిరసనకు వెళ్తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను కూటమి ప్రభుత్వం పోలీసుల ద్వారా హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. శనివారం పులివెందులలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందన్నారు. ప్రజల ఓటు హక్కుపై ప్రశ్నలు లేవనెత్తడం నేరం కాదని, ప్రజల తరఫున గొంతెత్తే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమ న్నారు.ఓట్ల చోరీపై ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి పోయి ప్రజల గొంతును అణచివేయడం సరికాదన్నారు. అధికారం శాశ్వతం కాదు, ప్రజాస్వామ్యమే శాశ్వతమని, ప్రజల ఓటు హక్కును, ప్రశ్నించే హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ధ్రువకుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

### కడపలో కాంగ్రెస్, సిటిజన్ ఫోరం నిరసన శిబిరం

ప్రజాభూమి,పులివెందుల



పీసీసీ అధిష్టానం ఆదేశాల మేరకు సిటిజన్ ఫోరం, కడప ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద శనివారం నిరసన శిబిరం నిర్వహిం చారు.కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోం దని, ఓటర్ల జాబితా నుంచి అన్యాయంగా ఓట్ల తొలగింపు జరుగుతోందని ఈ సందర్భంగా నాయకులు ఆరోపించారు. ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలంటే సీఈసీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి, రాయలసీమ జోనల్ రాధా రంగ మిత్రమండలి బాలం సుబ్బరాయుడు, గౌరీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి - ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల



కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం పులివెందుల నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద జై భారత్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 13 కోట్లకు పైగా ఓటర్లను అన్యాయంగా తొలగించారని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీని తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు అరవిన్ సారా, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గఫూర్, ముస్లిం ఐక్యవేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు హిమాం బాషా, నాగరాజు, బాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురంలో బ్రహ్మోత్సవ శోభ - ఆరు ఆలయాల్లో దసరా వేడుకలకు ముస్తాబు

ప్రజాభూమి పులివెందుల



సింహాద్రిపురంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.ప్రతిరోజూ సాయంత్రం మాడవీధుల్లో స్వామివారి పల్లకీ సేవ నిర్వహించనున్నారు. దశమి రోజున శ్రీవారి కళ్యాణాన్ని కడురమణీయంగా నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ జరగనుంది. సాయంత్రం శ్రీవారు రథంపై గ్రామోత్సవానికి రానున్నారు. ఈ సందర్భంగా మహిళా బృందం కోలాట ప్రదర్శన, శివశంకర్ బృందం బ్యాండ్ వాయిద్యాల నడుమ రథోత్సవం ఘనంగా జరగనుంది. అలాగే పాతూరు చౌడేశ్వరి అమ్మవారు, కొత్తూరు బైపాస్ రోడ్డు చౌడేశ్వరి దేవి అమ్మవారు, కనకదుర్గమ్మ ఆలయం, ఏడుబిల్లల పెద్దమ్మ ఆలయం, మహిళా మండలి వీధి పెద్దమ్మ ఆలయం, అంకాలమ్మ గూడూరు అంకాలమ్మ ఆలయాల్లో కూడా దసరా వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు.